




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

బుధవారం | 4 జూన్ 2025 | పేజీలు 8


# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



- యోగాపై ప్రజల్లో అవగాహన పెరగాలి
- 21న అంతర్జాతీయ యోగ దినోత్సవంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి
- నెల రోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవాలు
- దేవి అమ్మవారి దేవస్థాన ఆవరణలో యోగాసనాలు వేసిన జేసి, ఎరిక్షన్ బాబు, అధికారులు, ప్రజలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: భారతీయ సంస్కృతిలో భాగమైన యోగాపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందితో యోగా కార్యక్రమాలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపెయిన్‌ను నెల రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. మంగళ వారం ఉదయం మండల కేంద్రంలోని శ్రీమత్ బాల త్రిపురసుందరీదేవి అమ్మ వారి దేవస్థానం ఆవరణంలో యోగాంధ్ర-2025లో భాగంగా నిర్వహించిన యోగా కార్యక్రమంలో





మిగతా 3లో



3 లో...

## దళితులపై జగన్
# మొసలి కన్నీరు

- రౌడీలు, గూండాలకు కులాలు అంటగట్టి రాజకీయం చేయడం సిగ్గుచేటు
- నాడు దళితులపై హత్యలు, అత్యాచారాలు జరిగితే నోరు మెదపని జగన్
- ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి హింసించిన చరిత్ర జగన్‌ది
- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి




సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్: ఆర్డీవో



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ వాహనాలను రద్దుచేసి డిపోల ద్వారా లబ్ధిదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో వయోవృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ అందించే కార్యక్రమాన్ని మంగళవారం రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి ప్రారంభించారు.భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామపంచాయతీ లోని చౌక ధరల దుకాణాలను రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి పరిశీలించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన మన షాపు-మన రేషన్ కార్యక్రమంలో భాగంగా 65 సంవత్సరాలు నిండిన కార్డుదారు లైన వయోవృద్ధులు,గర్భిణీలు, వికలాంగులైన వారికి రావాల్సిన రేషన్ సరుకులను వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు తీసుకొని వెళ్లి ఇచ్చే విధానాన్ని గురించి డీలర్లకు అవగాహన కల్పించారు.60 సంవత్సరాలు నిండిన వయోవృద్ధుల జాబితాను మండల తహసిల్దారు శ్రీనివాసరావు డీలర్లకు అందజేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసిల్దారు శ్రీనివాసరావు,ఆర్ ఐ తన్నీరు లీలా ఆనంద ఫణి కుమార్,జేవి శ్రీనివాసరావు,వీఆర్వో లక్ష్మీ, డీలర్లు,లబ్దిదారులు ఉన్నారు. అనంతరం తహసీల్దారు ఎం శ్రీనివాసరావు రెవిన్యూ సిబ్బందితో మండలంలోని పలు గ్రామాలను పర్యటించి వయోవృద్ధులకు రేషన్ అందిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## అవకతవకలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు



నగరం, మేజర్‌న్యూస్ : వినియోగదారులకు ప్రతి నెలా అందజేసే నిత్యావసర వస్తువులను ఆయా రేషన్ డీలర్ల వద్ద ఎప్పుడైనా తీసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని మండల తహశీల్దారు జి. నాంచారయ్య అన్నారు. మంగళవారం మండల తహశీల్దారు కార్యాలయంలో మండలంలోని విఆర్‌ఓలు, గ్రామ సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యాంగులకు నిత్యావసర వస్తువులను ఆయా డీలర్లు లబ్ధిదారుల ఇళ్ళ వద్దకే వెళ్లి అందజేస్తారన్నారు. ఆయా నిత్యావసర వస్తువులు అందజేసే షాపుల పనితీరు సిబ్బంది ఎప్పటి కప్పుడు గమనించి అవకతవకలకు పాల్పడినట్లు గుర్తిస్తే సమాచారం అందించాలని, అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు గైకొంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ఎన్. సత్యనారాయణ, విఆర్‌ఓలు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళకు నిత్యావసర వస్తువులు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్ : 65 ఏళ్ళ పైబడిన వృద్ధ మహిళకు నిత్యావసర వస్తువులను మండల తహశీల్దారు జి. నాంచారయ్య పంపిణీ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన నగరంలోని షాపు నెం.753002లో ఆయన నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి మాట్లాడుతూ నెలలో ఎప్పుడైనా లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు సరఫరా చేయాలన్నారు. డిప్యూటీ తహశీల్దారు ఎన్. సత్యనారాయణ, నిత్యావసరాల సరఫరా డీలరు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ ఫీడర్ పరిధిలో బుధవారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని భట్టిప్రోలు సబ్ స్టేషన్ ఏఈ యం శాంతకుమారి మంగళ వారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయంగం 7 ల నుండి మధ్యాహ్నం గం 2 ల వరకు భట్టిప్రోలు పంచాయితీ పరిధిలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆమె తెలిపారు. ఈఅంతరాయన్ని,అసౌకర్యాన్ని ప్రజలు, వినియోగదారులు తెలుసుకొని సహకరించవలసిందిగా ఆమె కోరారు.

# బీసీ బాలికల వసతిగృహం ఏర్పాటు చేయాలని వినతి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం డివిజన్ కేంద్రంలో బీసీ బాలికలకు వసతి గృహాన్ని ఏర్పాటు చేయవలసిందిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పివిల్‌పి యాదవ్ మార్కాపురం సబ్ కలెక్టర్‌ని కోరారు. సుమారు 150 మందికి పైగా విద్యార్థినులు ప్రతి విద్యా సంవత్సరం లోనూ హాస్టల్ లేని కారణంగా ఉన్నత పాఠశాల విద్యను అభ్యసించకుం డానే తమ తమ గ్రామాలకు పరిమితమవుతున్నారు. బాలిక విద్య ఆవశ్యకతను గుర్తించి మార్కాపురంలో వసతి గృహాన్ని ఏర్పాటు చేయమని అనేక సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం తరపున విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నామని రానున్న విద్యా సంవ త్సరంలో ప్రైవేటు భవనంలో అయినా వసతి గృహాన్ని ప్రారంభించి పేద బీసీ బాలికలను విద్యావంతులను చేసేందుకు కృషి చేయవలసిందిగా సబ్ కలెక్టర్‌ని కోరారు. వసతి గృహాన్ని శాశ్వత ప్రాతిపదికన స్థల సేకరణ చేసి నూతన భవనాన్ని నిర్మించే ఏర్పాట్లను చూస్తామని కూడా సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సంవత్సరం ఎట్టి పరిస్థితుల్లో కూడా పుల్లలచెరువు, త్రిపురాంతకం ప్రాంతాల నుంచి కూడా వస్తున్నటువంటి బాలికలకు హాస్టల్ వసతి ఏర్పాటు చేయడం ద్వారా డ్రాపవుట్లు లేకుండా అందరినీ విద్యావంతులుగా చేసి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు సబ్ కలెక్టర్ తగు ప్రయ త్నాలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రతి విద్యా సంవత్సరం మొదట్లో బీసీ సంఘం వారి అభ్యర్థన మేరకు అప్పటి సబ్ కలెక్టర్లు ఆర్డీవోలు వేరే వసతి గృహాల్లో బాలికలకు కొంత మేరకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పివిల్‌పి యాదవ్ జాతీయ కార్య వర్గ సభ్యులు రంగస్వామి గౌడ్, అబ్రహాం, రాజకు మార్, శంకర్ గౌడ్, వెంకటేష్, నారాయణ, రాంబాబు, ముదిరాజ్ పాల్గొన్నారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామ రెవెన్యూ, వ్యవసాయ సహాయకులకు కౌలు దారు కార్డుల జారీపై తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో తాసిల్దారు కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం తర్లుపాడు మండలానికి 909 మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు (సిసిఆర్‌సి) ఇచ్చేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి టార్గెట్ ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా కౌలుదారు చట్టంలోని విధి విధానాలు ప్రకారం గ్రామ వ్యవసాయ సిబ్బంది సంబంధిత గ్రామాల్లో సొంత భూమిలేని కౌలు రైతులను గుర్తించి వారి వివరాలను గ్రామ రెవెన్యూ అధికారులకు తెలపాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి టి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కౌలుకు పొలం తీసుకుని సాగుచేయు రైతులు కౌలు కార్డు తీసుకోనడం వలన ప్రభుత్వం వారు అందించే పంటల బీమా, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ శాఖ నుంచి వర్తించే రాయితీలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలుగు పంట నష్టంకు గల రాయితీలకు కౌలు కార్డు తప్పనిసరి అని తెలియజేశారు. కౌలు కార్డుతో పంటను సాగు చేయు కౌలు రైతులకు పంటపై మాత్రమే హక్కు ఉంటుందని, భూమిపై ఎటువంటి హక్కు ఉండదని, భూ యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని, గ్రామస్థాయి సిబ్బంది భూ యజమానులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మీ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం ప్రధాన కూడలివద్ద ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా తగిన చర్యలు గైకొంటామని ఎస్ఐ భార్గవ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రహదారి మార్జిన్లపై చిరు వ్యాపారాలు చేసికొనేవారిని గుర్తించి ట్రాఫిక్‌కు అవరోధంలేకుండా తమ వ్యాపారాలు కొనసాగించు కోవాలన్నారు. సోమవారం రాత్రి వాహనాలు తనిఖీలో భాగంగా ఆయన సిబ్బందితో పాల్గొని ప్రయాణీకులు తమ వాహనాలకు సంబంధించిన అవసరమైన పత్రాలు కలిగివుండాలని, హెల్మెట్‌లేని ప్రయాణం నేరమన్నారు. ప్రతి రోజూ ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు.

## విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం ముఖ్యం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతును మంగళవారం విశ్రాంత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డిఎంహెచ్‌ఓ టి.శ్రీనివాసులు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం చాలా ముఖ్యం చదువుతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం ద్వారా వారు శారీర కంగా, మానసికంగా దృఢంగా ఉంటారు. ఆరోగ్యకరమైన విద్యార్థులు విద్యా విషయాల్లో బాగా రాణిస్తారు శ్రద్ధగా ఉంటారు. నేర్చుకో వడానికి సిద్ధంగా ఉంటారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి ఆరోగ్యం మహాభాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్.ప్రసన్న కుమారి, విశ్రాంత ఉపాధ్యాయులు బి.రామిరెడ్డి, యువ ప్రగతి పథం వ్యవస్థాపకులు ఎస్.డి.ఫరూక్, కార్తికేయ, నిత్య సాయి, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్‌కాలనీ స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని 16 బ్లాక్‌లో గల భగత్ సింగ్ కాలనీ స్థలాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివాంగ్, మార్కాపురం తాసిల్దార్ చిరంజీవి, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, సర్వే సంజీవయ్యలు మంగళవారం మధ్యాహ్నం కాలనీలో పర్యటించారు. లబ్ధిదారులను గుర్తించి త్వరలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా ఇళ్లా పట్టాలు పంపిణీ చేస్తామని ఆయన అన్నారు. వీరి వెంట 16 బ్లాక్ కౌన్సిలర్ దారి వేముల హర్షిత బాబి, వార్డు నాయకులు చల్లగాలి సాగర్, కాయకాయల తిరుపతయ్య, శివ, జక్కి వెంకటేశ్వర్లు, కరిముల్లా, ఫక్రుమియా తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 3వ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు పట్టణ విద్యుత్ శాఖ ఏఈ పవన్ కుమార్ తెలిపారు. ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ప్రభుత్వ ఏరియా వైద్యశాల, కూచపూడిపల్లి, పామూరు బస్టాండ్, చెప్పుల బజార్, గార్లపేట రోడ్డు ఇందిరా కాలనీ, శివనగర్ కాలనీ, సుభాష్ రోడ్, దొరువు రామాలయం వీధి, ఆంధ్ర బ్యాంకు బజార్, జవహర్ లాల్ స్ట్రీట్, ఉం గరం బిల్డింగ్ ఏరియా, ఎన్జీఓ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## కౌమార బాలికల నాయకత్వంపై అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చిన అలవలపాడు అంగన వాడీ కేంద్రంలో కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా 'కౌమార బాలికల నాయకత్వం, సాధికారతపై ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవి ఎస్.పార్వతి ఆధ్వర్యంలో కిశోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ పార్వతి మాట్లాడుతూ సాధికారిత ద్వారా బాలికలు సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం సాధించడానికి సహాయపడతాయని అన్నారు. దీనిని సాధించ డానికి విద్య, ఆరో గ్యం, జీవన నైపుణ్యాలు, సమాజంలో భాగస్వా మ్యం, నాయకత్వ అవకా శాలు,లింగ సమా నత్వం గురించి వారికి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు దీనికి అవరోధం కలిగిస్తున్నా యని, బాల్య వివాహాలు చేసుకోబోమని, విద్యనభ్యసిస్తామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సరస్వతి, జ్యోతి, ధనమ్మ, కిశోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# తీరంలో పోర్టు, షిప్ మేకింగ్ యూనిట్ నిర్మించాలి

**కుంకలమర్రు-కారంచేడు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి - రహదారుల మరమ్మతులకు తక్షణమే నిధులివ్వండి**
**రోడ్లు, భవనాల మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి ఎమ్మెల్యే సాంబశివరావు**

పర్చూరు, మేజర్‌న్యూస్: చిన్నగంజాం సముద్ర తీర ప్రాంత అభివృద్ధి కోసం గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ మరియు షిప్ మేకింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేయాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు. ఈ మేరకు మంత్రి వద్ద ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశమై వినతిపత్రం అందజేశారు. పోర్టులు షిప్పింగ్ హార్బర్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించాలని, పోర్టు నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నగంజాం తీర ప్రాంతం లాజిస్టిక్స్, షిప్ మానుఫాక్చరింగ్‌కు అనువైన ప్రదేశమని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. ఈ యూనిట్ ఏర్పాటు ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందని చెప్పారు. చిన్నగంజాం



ప్రాంతం భౌగోళికంగా పోర్టు నిర్మాణానికి అనువుగా ఉండటంతోపాటు, సముద్ర రవాణా అభివృద్ధికి తోడ్పడుతుందని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం (సాధ్యాసాధ్యాల)పై క్షేత్రస్థాయిలో అధ్యయనం నిర్వహించి నివేదిక తెప్పించిందని తెలిపారు. ఓడల తయారీ పరిశ్రమకు అన్ని అనుకూలతలు ఉన్నాయని పలు నివేదికలు వచ్చాయన్నారు. ప్రముఖ షిప్ మేకింగ్ కంపెనీలు ఇక్కడ పోర్టు నిర్మాణానికి ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. ఈ ప్రతిపాదనలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సమావేశంలో చర్చిస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. అలాగే కేంద్ర స్థాయిలో ముందుకు తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అలాగే కుంకలమర్రు కారంచేడు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఏలూరి అలాగే పలు రహదారుల మరమ్మతులకు నిధులివ్వాలని కోరారు. ఎమ్మెల్యే ఏలూరితో పాటు మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలు ఉన్నారు.

# దళితులపై జగన్ మొసలి కన్నీరు: మంత్రి స్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్: దళితుల పట్ల వైసీపీ అధినేత జగన్ మొసలి కన్నీరు కార్చుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం అమరావతి తాడేపల్లిలోని తన నివాసంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ హయాంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు కోకొల్లలు, వారి ఏ ఒక్క బాధితున్ని పరామర్శించని జగన్ నేడు గంజాయి బ్యాచ్‌ని పరామర్శించేందుకు తెనాలి వెళ్లడం సిగ్గుచేటన్నారు. గంజాయి బ్యాచ్‌పై పోలీసులు చర్యలు తీసుకోవడంలో తప్పేముంది. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే పోలీ సులు చూస్తూ ఊరుకోవాలా, నేరస్తు లను ప్రోత్సహించి



జగన్ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నిం చారు. రౌడీలకు, గూండాలకు కులా లు అంటగట్టి రాజకీయం చేస్తారా... గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో దళితులపై హత్యలు, అత్యాచారాలు జరిగితే నాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుపై జగన్ ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలి. నాడు కనీసం సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యుల్ని జగన్ పరామర్శించారా...? మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ని చంపిన పాపం మీది కాదా...? జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో అత్యాచారానికి గురైన దళిత మహిళ నాగమ్మ కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించకపోగా పరామర్శకు టీడీపీ ఎస్సీ నేతలపైనే ఎస్సీ అట్రాసిటీ కేసులు పెట్టి హింసించిన చరిత్ర జగన్‌ది. నాడు అనంతపురం జిల్లాలో దళిత సిఐ ఆత్మహత్యకు పాల్పడ్డానికి కారణం ఎవరు, ఆ సిఐ కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదు. వైసీపీ హయాంలో దళిత మహిళలపై దాడుల్లో రాష్ట్రాన్ని దేశంలోనే మెదటి స్థానంలో నిలిపిన ఘనత జగన్‌దే. వైసీపీ హయాంలో దళితులపై దాడులు చేసిన కేసుల్లో ముద్దాయి లంతా వైసీపీకి వైసీపీ కార్యకర్తలు, నాయకులే జగన్ నాడు వారిపై ఏం చర్యలు తీసుకున్నారు. జగన్ మాయ మాటలు దళితులు నమ్మే పరిస్థితి లేదు, దళితుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ,జగన్ ఇకనైనా కుట్ర రాజకీయాలు మానుకోవాలని మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి హితవు పలికారు.

## దళిత ఎస్ఐపై వైసిపి, బ్లూ మీడియా తప్పుడు ప్రచారం సరికాదు

మర్రిపూడి దళిత ఎస్సైపై వైసీపీ తప్పుడు ప్రచారం దుర్మార్గమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం ఆయన వెలగపూడి సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా మర్రిపూడి ఎస్సై ఎంక్వైరీ కోసం కొండపి మండలం జాళ్లపాలెంలో వైసీపీ రౌడీషీటర్ ఇంటికి వెళ్లారు. ఆ రౌడీ షీటర్ కుటుంబ సభ్యులే ఎస్సై విధులకు అడ్డుపడి ఎస్సై తమపై దాడి చేసినట్టు తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు. వాస్తవాలని వక్రీకరించి వైసీపీ నేతలు, బ్లూ మీడియా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలన అంతా జగన్ పోలీసులను ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపులకు వాడుకున్నారు. నేడు కూటమి పాలనలో పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేస్తూ శాంతి భద్రతలు కాపాడుతున్నారు. నిజాయితీగా పనిచేస్తున్న పోలీసులపై వైసీపీ తప్పుడు ప్రచారం హేయమైన చర్య అని మంత్రి స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**మొదటి పేజీ తరువాయి** జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, వై.పాలెం నియోజక వర్గం ఇంచార్జి ఎరిక్షన్‌బాబు, దేవస్థానం చైర్మన్ ఐ.వి. సుబ్బారావులతో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో భాగమైన యోగాపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందితో యోగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపెయిన్‌ను నెల రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21న వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున గౌరవ ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొను యోగ కార్యక్రమానికి 5 లక్షల మంది ప్రజలు పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా జిల్లాలోని గుండ్లకమ్మ, త్రిపురాంతకం, పాకల, కొత్తపట్నం బీచ్ తదితర 4 పర్యాటక ప్రదేశాలను యోగాంధ్ర కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈరోజు చారిత్రాత్మకమైన శ్రీమత్ బాల త్రిపురసుందరీ దేవి






అమ్మ వారి దేవస్థానం ఆవరణలో సుమారు రెండు వేల మందితో యోగా అభ్యాసాన్ని చేయడం జరుగుతుందన్నారు. ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. అనంతరం పతంజలి యోగా గురువు బాల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, వైపాలెం నియోజక వర్గం ఇంచార్జి ఎరిక్షన్ బాబు దేవస్థానం చైర్మన్ ఐవి సుబ్బారావు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఎంహెచ్ఓ డా. వెంకటేశ్వర్లరావు, పశుసంవర్ధక శాఖ డిడి రవికుమార్, సెట్వెల్ సీఈఓ శ్రీమన్నారాయణ, ఆలయ ఈఓ రజనీ కుమారి, పర్యవేక్షకులు రంగరాజు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు, విద్యార్ధినీ విద్యార్థులు సుమారు రెండు వేల మంది యోగాసనాలు వేశారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసిపి చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**ప్రజాతీర్పును గౌరవించాలి**
**వెన్నుపోటు కాదు.. జగన్ నుంచి ప్రజలకు విముక్తి కలిగిన రోజు**
**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్ జగన్ రెడ్డి, వైసీపీ పార్టీ మాత్రమేనని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహిస్తుండటంపై మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు నెరవేర్చిందన్నారు. కానీ అసలు హామీలేవి నెరవేర్చలేదంటూ ప్రజల మనసులో అబద్దాన్ని నాటే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ప్రజలకిచ్చిన ఎన్నో హామీలను తుంగలోకి తొక్కారన్నారు. వాస్తవంగా జగన్ రెడ్డి రక్తంలోనే వెన్నుపోటు ఉందని ఆయన తాత కాలం నుంచే ఇలాంటివి ఆకుటుంబానికి అలవాటన్నారు. కాంగ్రెస్‌ని అడ్డంపెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించాడన్నారు. బాబాయ్ కి గొడ్డలిపోటు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి ఇలా కుటుంబానికే వెన్నుపోట్లు పొడిచారన్నారు. మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్లు, బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు, అమరావతి విషయంలో ఇలా అన్నింటా వెన్నుపోట్లు పొడిచింది మీరు కాదా అంటూ నిలదీశారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, గుంతల రోడ్లు పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70 శాతం హామీల్ని నెరవేర్చామన్ని ఈ సందర్భంగా మీడియాకు తెలియజేసారు.

# వెన్నుపోటు, గొడ్డలివేటు పేటెంట్ జగన్‌దే

**జగన్ పాలనలో ఐదేళ్లు ప్రజలకు నరకం**
**జగన్ కుటుంబ వ్యవస్థకు వెన్నుపోటు**
**తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు అమలు**
**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



పర్చూరు, మేజర్‌న్యూస్: జగన్ పాలనలో ఐదేళ్లు ప్రజలు నరకం చూశారని వెన్నుపోటు దినోత్సవం అంటూ కొత్త నాటకం ఆడుతున్న మహా ఘనుడు జగన్, గొడ్డలిపోటుతో సొంత బాబాయిని హత్యచేసిన సంగతి అందరికి తెలుసునని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు. వెన్నుపోటు రాజకీ యాలలో జగన్ సిద్ధహస్తుడని మండి పడ్డారు. గంజాయి ముఠాను పరామర్శించడానికి జగన్ తెనాలి రావడం సిగ్గుపడాల్సిన అంశమని, పరామర్శ పేరుతో జగన్ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. సంఘ విద్రోహ కార్యకలాపాల్లో పాల్గొన్న వ్యక్తుల వద్దకు వెళ్లి పరామర్శించడం దారుణమని మండిపడ్డారు. జగన్ అలాంటి శక్తులకు అండగా నిలుస్తూ, వారికి నైతిక మద్దతు ఇస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రజలే వైసీపీకి తీర్పు ద్వారా గట్టి బుద్ధి చెప్పారని, అయినా కూడా జగన్ ఇంకా అహంకారంతో వెన్నుపోటు పాటలు పాడుతూ తిరుగుతున్నారన్నారు. వెన్నుపోటు.. గొడ్డలివేటు పేటెంట్ జగన్‌రెడ్డి దేనన్నారు. జగన్ ముఠా కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతునారన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు అమలు చేశామన్నారు. జగన్ సర్కార్ ఐదేళ్లల్లో 85 శాతం హామీలకు ఎగనామం పెట్టిందన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బైరైటీస్ మైన్‌లో జగన్ తాత రాజారెడ్డికి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్‌ని హత్య చేసి ఆ మైన్‌ను రాజారెడ్డి కబ్జా చేశాడని బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బైరైటీస్ గని యాజమాని అయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్‌ని అడ్డం పెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడన్నారు. శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి వెన్నుపోటు పొడిచాడన్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయ్‌ని గొడ్డలివేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడని పేర్కొన్నారు. ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని, మద్యపానం నిషేధంపై మాట తప్పి, మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికే వెన్నుపోటు పొడిచాడన్నారు. మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడని, అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదలను, కార్మికులను వెన్నుపోటు పొడిచాడని, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడన్నారు.

# ప్రజా సంక్షేమమే ఎన్డీయే కూటమి ధ్యేయం: ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి తీరుతామని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజారులో 65 సం.లు నిండిన వృద్దులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ అందించే కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రేషన్ అందించారు. జూన్ 1వ తేదీ నుంచి ప్రతి నెల 5వ తేదీలోపు 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ డీలర్లు స్వయంగా ఇంటి వద్దకే



తీసుకువచ్చి రేషన్ సరుకులు అందిస్తారని, ప్రతీ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 నుండి 12గంటల వరకు సాయంత్రం 4 నుండి 8గంటల వరకు రేషన్ పంపిణి చేయటం జరుగుతుందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు. ఇచ్చిన హామీలన్నిటిని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని ఇప్పటికే అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం, ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నెల 1వ తేదీన పెన్షన్లు అందించటం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభం అయినప్పటి నుంచి ప్రతి విద్యార్థి తల్లుల ఖాతాలోకి 15వేల రూపాయలు, రైతులకు అన్నదాత పథకం ద్వారా రూ. 20 వేలు నగదు అందించే కార్యక్రమానికి ప్రభుత్వం చేపట్టబో తుందని, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కూటమి ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు.



## ఘనంగా అభయాంజనేయస్వామి వార్షిక వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ అభయాంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవ వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.5 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కర్లపాలెం మండలం పాతనందయపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారికి గణపతి పూజ, పుణ్యాహవాచన, అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావి శ్రీనివాసరెడ్డి, రావి నరసారెడ్డి, గోపిరె డ్డి, కోకి శ్రీనివాసరెడ్డి, అట్ల అంజిరెడ్డి,కావూరి శ్రీనివాసరెడ్డి, అక్కల రమణారెడ్డి,పోతురాజు కోటేశ్వరరావు ,కావూరి మురళీకృష్ణారెడ్డి,కుంచాల పెదనాగిరెడ్డి,పులిచెర్ల నరేంద్ర, రావి రెడ్డిమ్మ ,బొడ్డు లక్ష్మారెడ్డి తదితర కమిటి పెద్దలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని బట్టగిరి తిరుపతిరెడ్డి కుమార్తె వివాహ మహోత్సవానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ రిఫరీగా శ్రీనివాసరావు ఎంపిక



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామానికి చెందిన సాదం శ్రీనివాసరావు ఈనెల 5 నుండి 8 తేదీ వరకు మంగి నపూడి బీచ్, మచిలీపట్నంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు శ్రీనివాస రావు ఎంపికైనట్లు ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం కల్పించి ఈ స్థాయికి తీసుకొచ్చిన శ్రీకాంత్, ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ రిఫరీస్ బోర్డ్ చైర్మన్ బి.మురళి కుమార్, ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ రిఫరీస్ బోర్డ్ కన్వీనర్ పి.రవీంద్ర బాబుకి, ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసి యేషన్ ప్రెసిడెంట్ కుర్ర భాస్కర రావు, సెక్రటరీ వై పూర్ణ చంద్రరావుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలందరికీ స్వామి ఆశీస్సులు: తాంద్ర



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై మెండుగా ఉండాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు అన్నారు. కర్లపాలెం మండలం పాతనందాయ పాలెం గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు గ్రామంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర వెంట ఆ గ్రామ పెద్ద ఆక్వా పారిశ్రామికవేత్త అక్కల రమణా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో కాలనీకి అండర్ పాస్



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని విజయ నగరం కాలనీ గ్రామం మీదగా నూతంగా నిర్మించిన పిడుగురాళ్ల–వాడరేవు జాతీయ రహదారి వద్ద అండర్ పాస్ నిర్మాణాన్ని అధికారులు, నాయకులు, గ్రామస్తుల సమిష్టి కృషితో సాధించగలిగామని ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. మంగళవారం విజయనగర్ కాలనీలో పర్యటించిన ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. సందర్భంగా పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ విజయనగరం కాలనీ వాసులకు దహన సంస్కారాలు చేసుకునేందుకు ఉన్న స్మశాన వాటిక మీదగా నూతన రహదారి నూతన రహదారి నిర్మించడంతో స్మశాన వాటికకు వెళ్లేందుకు వీలు లేకుండా పోయిందన్నారు. అయితే కాలనీకి అనుకొని ఉన్న స్మశాన వాటికకు హైవే కింద నుండి అండర్ పాస్ నిర్మించాలని గత కొంతకాలంగా ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగిందన్నారు. టెండర్ ప్రకారమే పనులు జరుగుతున్నాయని.. అండర్ పాస్ నిర్మిస్తే టెండర్ రద్దు చేసి మరో టెండర్ పిలవాల్సి ఉంటుందని చెప్పి అండర్పాస్ నిర్మాణ అంశాన్ని విరమించుకోవాలని గ్రామస్తులకు హైవే చెప్పడం జరిగిందన్నారు. అయితే ఇంతటితో ఈ సమస్యను వదిలిపెట్టకుండా జిల్లా కలెక్టర్, జెసి, ఆర్‌డిఓ, ఎమ్మార్వోలు దృష్టికి తీసుకువెళ్లి పట్టుబట్టి అండర్ పాస్ నిర్మాణాన్ని సాధించగలిగామని చెప్పారు. రాజకీయ పెద్దలతో పాటు, స్థానిక ఎమ్మెల్యే కూడా గ్రామస్తులు విన్నవించిన సమస్యపై సానుకూలంగా స్పందించి తమ వంతు కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో తహసిల్దార్ గోపికృష్ణ, ఉసురుపాటి సురేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మాఫియాపై టిడిపి ఉక్కుపాదం



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో గత ఐదేళ్ల లో విచ్చల విడిగా గంజాయి అమ్మకాలు జరిగాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, కూటమి ప్రభుత్వ పాలనలో గంజాయి డ్రగ్స్ మాఫియాపై ఉక్కు పాదం మోపుతున్న తరుణంలో ప్రజలను పక్కదోవ పట్టించేందుకు దళితుల పేరుతో వైసిపి నేత జగన్ రెడ్డి గంజాయి బ్యాచ్‌కి అధినేతగా మారి చేస్తున్న రాజకీయాన్ని ప్రజలు అసహ్యించు కుంటున్నారని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు అన్నారు. ఏడాది కాలంలో ప్రజలు ఎంతో ఆనందంగా సుఖశాం తులతో జీవిస్తున్నారని, ఓర్వలేని వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఉనికిని చాటుకునేందుకు వెన్నుపోటు దినంగా నిరసనలకు పిలుపునిస్తే ప్రజలు సహించలేరని హెచ్చరించారు. దర్శిలో టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాసంలో మంగళ వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజక వర్గ టిడిపి నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం సుబ్బారావు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, గొర్రె సుబ్బారెడ్డి, శ్రీనాథ్, రూపీనేని వెంకట్రావు, ఊరిబిండి మధు తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథంతో హారిజోన్ పబ్లిక్ స్కూల్




వేటపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో గతంతో పోల్చుకుంటే ఇప్పుడు కొంత మెరుగ్గా ఉందని, విద్యార్థులకు సరైన విద్య అందిస్తే వారి భవిష్యత్ వారే నిర్ణయించుకునే సామర్థ్యం వస్తుందని, అందుకు చదువే సరైన ఇంధనమని, హారిజోన్ పబ్లిక్ స్కూల్ ఫౌండర్ విద్యావేత్త పొగడ దండ రవికుమార్ మంగళవారం ప్రెస్ మీట్‌లో ప్రస్తావించారు. విద్యార్థులు మార్కులకే పరిమితం అవుతున్నారు కానీ, సరిగా చదవడం కూడా రాలేని దుస్థితి కొంతమందిని చూశానని, లోపం ఎక్కడ ఉందని ఆలోచిస్తే, కొన్ని విద్యాసంస్థలు పిల్లలను పాస్ చేసే విధానంలో ఆలోచిస్తూ, పేరెంట్స్‌ను మభ్యపెడుతున్నారని అన్నారు. చిన్న తరగతుల్లో వారి ఫౌండేషన్ సరిగా లేకుంటే ఇంటర్, డిగ్రీ స్థాయికి వచ్చే నాటికీ చదవడానికి ఇబ్బంది పడుతున్నాట్లు గ్రహించిన నేను, సొంత విద్యా సంస్థను నెలకొల్పి కొంతవరకైనా పిల్లల అభివృద్ధికి నా వంతు కృషి చేయాలనే సదుద్దేశంతో హారిజాన్ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభిస్తున్నానని నా భార్య హరిణి ఎంటెక్, ప్రెసిడెంట్‌గా, కుమార్తె హర్షి ఎంఎస్‌యూ ఎస్ఏ మేనే జింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మా స్కూల్ నందు డిజిటల్ క్లాసులతోపాటు అన్ని వసతులను కల్పిస్తూ, తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అనుభవజ్ఞులైన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను నియమించడంతోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు (నేషనల్ స్థాయి) తీసుకున్నట్లు తెలిపారు.



## కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు

**- ఎమ్మెల్యే ఆనందబాబు**

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గంజాయి వ్యాపారులు, డ్రగ్ డీలర్లు, బ్లేడ్ బ్యాచ్‌లకు జగన్ మోహనరెడ్డిని గౌరవాధ్యక్షులుగా నియమిస్తే బాగుంటుందేమోనని వేమూరు శాసనసభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు విమర్శించారు. గంజాయి అమ్మడం, ఆడపిల్లలను వేధించడం నేరం కాదన్నట్లుగా జగన్ మాటలు ఉన్నాయన్నారు. గతంలో మతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టారు. ఇప్పుడు కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆనంద్ బాబు,వైసిపి అధ్యక్షులు జగన్ వైఖరిపై దుయ్యబట్టారు. మంగళ వారం టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజలంటే జగన్ కు కోపం రోజురోజుకూ పెరిగిపోతోందన్నారు. డాక్టర్ సుధాకర్‌ను మాస్క్ అడిగినందుకు నడిరోడ్డుపై దాడి చేసి చంపారు. గురజాలకు చెందిన దోమతోటి విక్రమ్‌ను హైదరాబాద్ నుంచి పిలిపించి వైసీపీ గూండాలు హత్య చేశారని పేర్కొన్నారు. అందుకే కుట్రలు,కుయుక్తులతో ప్రజలను మభ్యపెడుతున్నాడని ఆనంద బాబు ఆరోపించారు.

## పెద్దమ్మతల్లి పుట్ట బంగారం వేడుకలో నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మంగళవారం సిఎస్ పురం రాచూరి పెద్దమ్మతల్లి పుట్ట బంగారం ఉత్సవంలో మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాలయం సమీపంలోని నారకొండ వెళ్లే రహదారి నందుగల అమ్మవారి పుట్టవద్దకు వెళ్లి పూజలుచేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, పి.నరసయ్య, తోట చిన్నా, బత్తుల దేవరాజు, బి.వెంకటాద్రి, బి.వెంకటరమణ, యం.నారాయణ, కె.వెంకటకొండయ్య, పలువురు స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

# 12న ఒంగోలులో బ్రిలియంట్ ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్-2025



## బ్రోచర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల జూన్ 12వ తేదీ ఒంగోలులోని ఏ1 కన్వెన్షన్ హాల్లో జరుగునున్న జాతీయ స్థాయి బ్రిలియంట్ ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్ –2025కి సంబంధించిన బ్రోచర్‌ని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. బ్రిలియంట్ కంప్యూటర్ సంస్థ అధినేత డాక్టర్ షేక్ న్యామత్ మంగళవారం కలెక్టర్‌ను ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. అనంతరం బ్రోచర్ ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా బ్రిలియంట్ సంస్థ జిల్లాలోని విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రతి సంవత్సరం ఉచితంగా మెగా ఫెయిర్ నిర్వహిస్తున్నామని దీని వలన ఎంతో మంది విద్యార్థులు ఎన్నో విధాలుగా లబ్ది పొందుతూ తమ ఉజ్వల భవిష్యత్‌కి బాటలు వేసికొంటున్నారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం కూడా ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ కాలేజీల్లో చేరబోయే విద్యార్థులకు వెబ్ కౌన్సిలింగ్‌పై అవగాహన కల్పించడంతో పాటు, స్పెషల్ కోర్సులుతో పాటు, కెరీర్ గైడెన్స్ కూడా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మెగా ఫెయిర్‌లో జిల్లా కలెక్టర్ అన్సారియాతో పాటు మాజీ డిజిపి కెఆర్ఎం కిషోర్ కుమార్, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు, పేరెన్నికగన్న యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలల్లో పని చేస్తున్న ప్రిన్సిపాల్స్, డైరెక్టర్స్, ప్రొఫెసర్స్, మరికొందరు ప్రముఖులు, బ్యాంకర్స్ పాల్గొని, తమ అమూల్యమైన సందేశములు అందించనున్నారని పేర్కొన్నారు. ఎప్పటిలాగే పేరెన్నికగన్న యూనివర్సిటీ లు, ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కళాశాలల వారు మరియు నేషనలైజ్డ్ బ్యాంక్స్ తమ స్టాల్స్‌ని ఏర్పాటు చేసి, విద్యార్థుల సందేహములను నివృత్తి చేయనున్నారని చెప్పారు. స్పాట్ అడ్మిషన్లు, ఎడ్యుకేషన్ లోన్స్ చేసికోవచ్చు. ఫెయిర్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ ఉంటుందని విచ్చేసిన విద్యార్థులకు ఫ్రీ లంచ్ ఏర్పాట్లు కూడా చేస్తున్నామని తెలియచేస్తూ, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ సంస్థ ఎం.డి. డాక్టర్ తోహారా, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. లక్కీ డిప్ ద్వారా లాప్ టాప్‌లను అందిస్తామని, ఎంట్రీ పాస్ ల కోసం, ఫ్రీ బస్ పాస్‌ల కోసం బ్రిలియంట్ కంప్యూటర్స్ సెల్ నం. 8019479999ను సంప్రదించాలని కోరారు.

# రామచంద్రయాదవ్‌పై పోలీసుల జులుం సిగ్గుచేటు: మిరియం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలపై పోరాడుతున్న భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్‌ని చూచి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు భయపడుతున్నారని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ప్రశ్నించారు. సోమవారం నాడు విజయవాడ నందు నిరుద్యోగ సమస్యపై ధర్నాలు ప్రసంగించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయటానికి వెళుతుండగా సత్యనారాయణపురం సిఐ దురుసుగా ప్రవర్తించటం దారుణమని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం కూని చేయబడిందని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా రామచంద్రయాదవ్‌కి మద్దతుగా సభలు సమావేశాలు ఏర్పాటు చేసి బీసీ నాయకునిపై ప్రభుత్వ అండతో దురుసుగా ప్రవర్తించిన సీఐని సస్పెండ్ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగం ప్రకారం పోలీసులు వ్యవహరించటం లేదని ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమం నిర్వహిస్తామని శ్రీనివాసులు తెలిపారు. సిఐని సస్పెండ్ చేయకపోతే ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి కేంద్ర పెద్దలకు రాష్ట్ర పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు.

# గెలుపు, ఓటములు కాదు.. క్రీడా స్ఫూర్తితో ఆడాలి: ఎస్పీ








ఒంగోలు, మేజర్‌న్యూస్: క్రీడాస్ఫూర్తితో ఆటల్లో పాల్గొనాలని, గెలుపోటములు ముఖ్యం కాదని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. శాంతి భద్రతలను కాపాడడంలో నిరంతరం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం, వారిలో ఉత్సాహాన్ని క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పెరేడ్ గ్రౌండ్‌లో ఒంగోలు, దర్శి, మార్కాపురం, కనిగిరి, ఆర్ముడ్ రిజర్వ్, స్పాట్ టీం మరియు ఐటి కోర్ 7 జట్లకు నిర్వహిస్తున్న ఎస్.పి ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా ఎస్పీ ప్రారంభించి క్రికెట్ మ్యాచ్‌లను ఆసక్తిగా తిలకించారు. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యం పెంపొందుతుందన్నారు. నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది క్రీడలతో ఒత్తిడి నుండి బయటపడవచ్చున్నారు. క్రికెట్ అంటే అది కేవలం క్రీడ మాత్రమే కాదని గ్రహించాలని, జట్టును స్ఫూర్తిమంతంగా నాయకత్వ లక్షణాలతో నడిపించడానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, పోరాట పటిమ వంటి వాటిని పెంపొందించుకోవడానికి ఇది సహకరిస్తుందన్నారు. 'పోలీసులు ప్రజల సేవలో ఎప్పుడూ ముందుంట నన్నారు. పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డిఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మీ నారాయణ, సాయి ఈశ్వర్ యశ్వంత్, నాగరాజు, శ్రీనివాసరావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐ వెంకటేశ్వరనాయక్‌ను కలిసిన టిడిపి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్థానిక పోలీసు స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన యం.వెంకటేశ్వరనాయక్‌ను మంగళవారం మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య ఆధ్వర్యంలో టిడిపి ప్రజా ప్రతినిధులు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా యస్ఐ వెంకటేశ్వర నాయక్‌ను శాలువాలతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్ఐ నాయకులతో మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరి రక్షణకు సహకరించాలని అదే విధంగా గ్రామాల్లో వివాదాలకు తావులేకుండా నాయకులు సమన్వయంగా ఉండాలని సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఎస్ఐ వెంకటేశ్వరనాయక్‌ను కలిసినవారిలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, క్లస్టర్ ఇంచార్జి ఎన్.సి.మాల కొండయ్య, మాజీ ఎంపిపి తోడేటి పెదఅల్లూరయ్య, సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, నాయకులు ఏ.రామకృష్ణంరాజు, బొబ్బూరి రమేష్, చెరుకుపల్లె వెంకటరెడ్డి, తోట చిన్నా, బత్తుల వెంకటాద్రి, కె.వెంకటకొండయ్య, పి.గురుకృష్ణ, షేక్ రజ్జాబ్ బాషా, కె.ప్రసాద్, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పెద్దమ్మతల్లికి అభిషేకం, పూజలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలో భారీగా నిర్వహించే శ్రీరాచూరి పెద్దమ్మతల్లి తిరునాళ్ళ ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజు మంగళవారం పెద్దమ్మ తల్లికి పంచామృత అభిషేకం వివిధ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దమ్మతల్లిని పట్టువస్త్రాలు వెండితొడుగులు పూలమాలలు నిమ్మకాయల దండలు ఆభరణాలతో విశేష అలంకరణచేసి పూజలను దేవస్థానంఅర్చకులు గురుకేశవాచారి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మేళతాళాలు, తప్పెట్లు, డప్పువాయిద్యాల మధ్య పెద్దమ్మ తల్లి పుట్ట బంగారుకు కోలాహలంగా శివాలయం సమీపంలోని పెద్దమ్మతల్లిపుట్ట వద్దకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం పెద్దమ్మతల్లి పుట్టబంగారం తీసుకువచ్చి దేవస్థానంలో ఉంచారు. అనంతరం తిరుమలశెట్టి వారి ఇంటివద్ద నుండి పసుపు, కుంకుమ ఘటము కోలాహలంగా తీసుకువచ్చారు. పెద్దమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా సి.ఎస్.పురం పట్టణం భక్తజనసందడి నెలకొన్నది. ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు సాంఘిక నాటకాల ప్రదర్శన విశేషంగా ప్రజలను కనువిందు చేస్తున్నాయి.

# క్విస్ కళాశాలలో ఘనంగా ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్

-928 మందికి క్యాంపస్ ఉద్యోగాలు
-ప్రత్యేక శిక్షణ, నైపుణ్యశిక్షణ వల్లే సాధ్యం
-విద్యార్థులకు సన్మానం




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పరిధిలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్ మెంట్ సక్సెస్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈఏడాది రికార్డుస్థాయిలో 928 మందికి ప్లేస్ మెంట్స్ వచ్చాయని, ఇది చాలా గర్వకారణమని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్యకల్యాణ్ చక్రవర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్లేస్ మెంట్ సక్సెస్‌మీట్ నిర్వహించి విద్యార్థులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా ప్లేస్ మెంట్స్ సాధించిన విద్యార్థులకు అత్యంత వైభవంగా కళాశాలలోకి స్వాగతం పలికారు. అనంతరం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రినెట్ జీసిఈ కార్పొరేట్ కంపెనీ ప్రతినిధి అరుణ్ కుమార్ శుభనవీస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతమందికి ప్లేస్ మెంట్స్ రావడం రికార్డ్ అని కొనియాడారు. అనంతరం మాట్లాడిన క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ నిడమానూరి గాయత్రి విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లేస్ మెంట్ సెల్ డీన్ డాక్టర్ జగదీశ్, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.హనుమంతరావు, క్విస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్‌బాబు, హెచ్ వోడీలు, డీన్‌లు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వాళ్లంతా ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలు అందజేశారు.



## బండలాగుడు పోటీల కరపత్రాల ఆవిష్కరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని వి.ఆర్.నగర్ నందు వెలసిన రాచూరి పెద్దమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా కాపునాయుడుల ఆధ్వర్యంలో 5వ తేది గురువారం జరగనున్న రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీల కరపత్రాలను మంగళవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోదరులు కె.వి.ప్రకాశరావు, కదిరి పార్ధసారధి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎద్దుల పోటీలను విజయవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కె.వి.ప్రకాశరావు, కదిరి పార్ధసారధి, ఎంపిటిసి మన్నేపల్లి వెంకటసుబ్బమ్మ పెద్దన్న, కె.వి.ఎన్.ఎల్ ప్లస్ కళాశాల ఛైర్మన్ ఇరగని చలపతిరావు, మన్నేపల్లి శ్రీనివాసులు, మునగల నారాయణరెడ్డి, యం.కాశిరెడ్డి, మన్నేపల్లి వెంకటరవికుమార్, పి.తిరపతయ్య,జె.మాధవ, ఖాసిం బాషా, మహేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

## పెద్దమ్మతల్లి దేవస్థానంలో దద్దాల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సి.ఎస్.పురం వడియరాజులనగర్ నందు వెలసిన మహిమాన్వితమైన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి కనిగిరి వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానం నిర్వాహకులు, వైసిపి అభిమానులు దద్దాల నారాయణకు ఘనస్వాగతం పలికారు. అనంతరం పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అభిమానులు దద్దాల నారాయణను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దద్దాల నారాయణ, ఎంపిటిసిలు మన్నేపల్లి వెంకటసుబ్బమ్మ పెద్దన్న, బత్తుల రమాదేవి మాల్యాద్రి, సర్పంచ్ బొట్లా చిరంజీవి, నాయకులు ఇర్ల వీరాంజనేయులు, బోయిన లక్ష్మయ్య, టి.అంకబాబు, బండారు వెంకటేశ్వర్లు, బత్తుల కొండయ్య, బత్తుల దేవరాజు, స్థానిక వైసిపి ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి గుర్తుతెలియని వృద్ధుడి మృతి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: రైలు కిందపడి గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన చీరాల మండలం విజయనగర కాలనీ గ్రామంలో స్వాగతం పలికే ఆర్చి వద్ద బుధవారం జరిగింది. అందిన వివరాల మేరకు గుర్తుతెలియని సుమారు 65 సంవత్సరాలు గల వృద్ధుడు రైలు ప్రమాదానికి గురై ట్రాక్ వద్ద మృతి చెంది ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. అయితే మృతుడు కాలనీవాసి కాదు అని బయట వ్యక్తిగా భావిస్తున్నారు. అయితే మృతుడు రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపడ్డాడా? లేక పట్టాలు దాటుతుండగా ప్రమాదానికి గురయ్యాడా? అనే విషయంపై స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా పలువురు స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. మృతుని పూర్తి వివరాలు రైల్వే పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది. కాగా మృతి చెందిన వృద్ధుడు తెల్లని చొక్కా, తెల్లని ప్యాంటు ధరించి ఉన్నారు.ఈ మేరకు రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు మృతదేహాన్ని తరలించారు.

## బిజేపి మండల కమిటీ ఏకగ్రీవం

నగరం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లాలో నగరం మండలం మొదటి స్థానంలో నిలిచేందుకు పార్టీని బలోపేతం చేసికొందామని స్థానిక మండల బీజేపీ అధ్యక్షులు జుజ్జువరపు సురేష్ అన్నారు. మంగళవారం ఆయన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా అలపర్తి వెంకటాచలపతిరావు, చమళ్ళమూడి సునీత, శెట్టిపల్లి నాగసుధారాణి, కట్టుపల్లి శివపార్వతి, యేమినేని నాగబాబు, కారంకి వెంకటసుబ్బారావులను ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శులుగా యల్లాప్రగడ సీతాపతి, కారంకి రాజేష్‌బాబు, కార్యదర్శులుగా మోపిదేవి శ్రీని వాసరావు, జుజ్జువరపు సుశీల, కొక్కిలిగడ్డ కాంతారావు, బొలిశెట్టి వెంకటప్ర సాద్, పామర్తి బాలకృష్ణ, కోశాధికారిగా కట్టుపల్లి చంద్రశేఖర్, సోషల్ మీడి యా ఇన్‌చార్జిగా కొక్కిలిగడ్డ అమర్‌నాథ్‌లను ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు.

# కొత్త గొల్లపాలెం అభివృద్ధిపై దృష్టి పెట్టాలి: కలెక్టర్





సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెం గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ ఒకటవ తేదీన నిర్వహించిన పి4 కార్యక్రమంలో భాగంగా ఎంపిక కాబడిన చిన్నగంజాం మండలంలోని కొత్తగొల్లపాలెం గ్రామంనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు ఆదేశించారు. కొత్త గొల్లపాలెం అభివృద్ధి పనులను అధికారులందరూ చిత్తశుద్ధితో పూర్తిచే యాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, గృహ నిర్మాణ సంస్థ అధి కారి వెంకటేశ్వరరావు, ఆర్‌డ బ్ల్యుఎస్ ఎస్.ఈ అనంతరాజు, పిడి డ్వామా విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, ఏపీ సీపీడీసీఎల్ ఈఈ మల్లిఖార్జున రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్,సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దెబోరా, చిన్నగంజాం తహసిల్దార్ ప్రభాకర్, వీక్షణ సమావేశం ద్వారా సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి పాల్గొన్నారు.

## కూటమి సర్కార్‌తో అభివృద్ధి పరుగులు: సలగల



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏడాది క్రితం వైసీపీని రాష్ట్ర ప్రజలు భూ స్థాపితం చేసి ప్రశాంతత వాతావరణంలో ప్రజల జీవిస్తున్నారని బాపట్ల టిడిపి అధ్యక్షుడు, మావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ అన్నారు. మంగళవారం బాపట్లలో నిర్వహిం చిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సహకారంతో అధికారం చేపట్టిన కూటమి సర్కార్‌లో నేడు అభివృద్ధి సంక్షేమాలు పరుగులు పెడుతున్నాయన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తో ప్రజలకు మేలు చేశామన్నారు. అదే విధంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందజేస్తూ పేద కుటుంబాల్లో వెలుగు నింపుతున్నమని చెప్పారు. రాష్ట్రంలో 20వేల కిలోమీటర్ల రహదారులు మరమ్మతులు చేశామని, 1470 కోట్లు గత ప్రభు త్వంలో రైతులకు ఇవ్వకపోతే తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు నగదు చెల్లించడం జరిగిందన్నారు. త్వరలోనే తల్లికి వందనం ఉచిత బస్సు ప్రయాణం పథకాలను పూర్తిగా అమలులోకి తెస్తామని చెప్పారు. ప్రజల ప్రశాంతంగా క్షేమంగా ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి వైసీపీ మూకలిచే అల్లర్లు, రౌడీ యిజాలను ప్రోత్సహిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడని చెప్పారు.

## లారీ, కారు ఢీ ప్రమాద స్థల పరిశీలన



కొమరోలు, మేజర్‌న్యూస్: గత శుక్రవారం తాటిచెర్ల మోటు సమీపంలో లారీ, కారు ఢీకొన్న సంఘటనలో ఐదు మంది మృతి చెందిన ప్రమాద సంఘటన స్థలాన్ని మంగళవారం జిల్లా ఉన్నతాధికారుల బృందం ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ వెంకటేశ్వర్లు, ఆర్టీవో సుశీల, ఎన్‌హెచ్ ఎఐ డైరెక్టర్ పార్వతీశం, స్థానిక సీఐ రామకోటయ్య, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్, ఎస్సై నాగరాజు, స్థానిక ఆర్ అండ్ బి ఏఈ సుధాకర్‌లతో కలిసి ప్రమాదం జరిగిన రోజు పరిస్థితులను, జరిగిన సమయాన్ని, ప్రమాదం జరగడానికి గల కారణాలను సమీక్షించి, ప్రమాదాలు నివారించి ప్రాణాలు కాపాడాలంటే ఏ విధమైన చర్యలు చేపడితే బాగుంటుందో చర్చించి నివేదిక రూపంలో పై అధికారులకు అందజేయనున్నట్లు వారు తెలియజేశారు. ప్రధానంగా ఈ రోడ్డుపై ప్రమాదం జరగడానికి డబుల్ వే కావటం, అలాగే మితిమీరిన వేగం, ఓవర్టేక్ చేసి వాహనాలను గమనించుకోకుండా క్రాస్ చేయడం ద్వారానే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు అర్థమైందని, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రోడ్లు భవనాలు, రవాణా శాఖ, పోలీస్ శాఖ ఇలా అన్ని శాఖలను కలుపుకొని ఏవైతే చర్యలు చేపట్టాలో, ప్రభుత్వం నుంచి ఎటువంటి మంజూరులు అవసరమో వాటి కోసం ప్రయత్నించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోనున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## జగన్ పరామర్శ యాత్ర సిగ్గుచేటు: సోమరౌతు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: గంజాయి మత్తులో ఆగడాలు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టడమే కాకుండా పోలీసులు పై తిరగబడుతున్న గంజాయి బ్యాచ్ కి మద్దతిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఏమని సందేశం ఇస్తారని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ ప్రశ్నించారు. మంగళవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ తెనాలి పట్టణంలో గంజాయి మత్తులో పోలీసులపై తిరగబడినటువంటి యువకులను పోలీసులు మందలిస్తే దాన్ని ఆసరాగా చేసుకుని రాష్ట్రంలో ఏదో జరిగిపో తుందన్నట్టుగా వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి పరామర్శ యాత్ర చేయడం ఆయనకే తగిందన్నారు.కూటమి ప్రభుత్వం లో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డు సంక్షేమంతో కూడిన సుపరి పాలన అందిస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చాలన్న ఉద్దేశంతో వైసిపి నేతలు ఇలాంటి అరాచకాలు పాల్పడుతున్నారని అనురాధ విమర్శించారు.జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన మర్చిపోరని అనురాధ తెలియజేశారు. ఇకనైనా వైసీపీ నేతలు రాష్ట్ర అవసరాలకు,ప్రజా సంక్షేమానికి సూచనలు చేస్తే ప్రజల హర్షి స్తారు తప్ప,కావాలని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే ప్రజలు జగన్మోహన్ రెడ్డి నమ్మే పరిస్థితి లేదని గ్రహించుకోవాలని ఆమె హితవు పలికారు.



## గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక శాఖ గ్రంథాలయంలో మంగళవారం వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే కథలు చెప్పించుట ,పుస్తకములు చదివించుట, చిత్రలేఖనం, చదరంగం నేర్పించుట, వివిధ రకాల ఆటలు ఆడించుట జరిగినది. విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించుట జరిగినది. ఈ వేసవి సెలవులలో ప్రతిరోజు గ్రంథాలయంను ఉపయోగించుకోవాలని గ్రంథపాలకులు జి.వి.శివారెడ్డి తెలియచేశారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి



తర్లుపాడు, మేజర్ న్యూస్: మండలంలోని కేతిగుడిపి గ్రామ సమీపంలోని రైల్వే ట్రాక్ పై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతుడు చిలక నాగయ్యగా పోలీసులు గుర్తించారు. ఇప్పటికే రైల్వే పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లుగా వెల్లడించారు. నాగయ్య ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను విచారణలో తెలియవలసి ఉందని రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఈ.హరికృష్ణ తెలిపారు.

## 50 కేజీల బియ్యానికి 48 కేజీలు



కర్లపాలెం, మేజర్ న్యూస్.రేషన్ బియ్యం 50 కేజీల బస్తాలను గోడౌన్ నుంచి రేషన్ షాపుకు వచ్చిన తరువాత కాటా వేస్తే 47, 48 కేజీలు వస్తున్నాయని ఎట్రావారిపాలెం డీలర్ రవి తహశీల్దార్ సుందరమ్మ దృష్టికి తీసుకువచ్చారు. కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామంలోని షాపు నెంబర్ 17 లో రేషన్ సరుకుల పంపిణీని తహశీల్దార్ సుందరమ్మ పరిశీలించారు.గ్రామంలోని 65 సంవత్సరాల వృద్ధులు, వికలాంగులుకు ఈ నెల 5 లోపు ఇంటికి వెళ్లి రేషన్ ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా డీలర్ రవి మాట్లా డుతూ 50 కేజీలు ఉండాల్సిన బియ్యం బస్తా 47,48 కేజీలు వస్తున్నాయన్నారు.దీంతో మాకు నెలకు 200 కేజీలు బియ్యం తక్కువగా వస్తున్నాయని దీనివల్ల తనిఖీలకు వచ్చిన అధికారులు కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. గౌడౌన్ నుంచి బియ్యం తీసుకొచ్చేటప్పుడు కాటా చూసు కొని తీసుకొచ్చుకోవాలని డీలర్‌కు తహశీల్దార్ సుందరమ్మ సూచించారు. కార్యక్రమంలో విఆర్ఓ సాంబయ్య పాల్గొన్నారు.

# పలు రంగాలలో విశిష్ట సేవలందించిన పరాంకుశం: డాక్టర్ మద్దాళి

## "పరాంకుశం"ఘన సత్కారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పలు రంగాలలో విశిష్ట సేవలు అందించి, ఏపీఎస్ఆర్టీసీలో గత 40 సంవత్సరాలు పూర్తిచేసుకుని పదవీ విరమణ చేసిన పరాంకుశం శ్రీనివాసమూర్తి ప్రజలందరి మన్ననలు పొందారని శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మద్దాలి మాధవ రావు కొనియాడారు. స్థానిక శ్రీ వాసవి కళ్యాణ మండపంలో అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావు



ఆధ్వర్యంలో బ్రాహ్మణ సేవా సమితి చీమకుర్తి బ్రాహ్మణ సేవా సంఘం సమితి ప్రతినిధులు సమక్షంలో తలపాగ, గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్. మద్దాళి మాధవరావు మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీలో వివిధ హోదాలలో పనిచేసే, ఏడీసీగా పదవి విరమణ చేసి, పలు రంగాలలో విశిష్ట సేవలు అందించి అందరి మన్ననలు పొంది అందరివాడిగా గుర్తింపు తెచ్చుకున్న గొప్ప వ్యక్తి "పరాంకుశం శ్రీనివాసమూర్తి" అని డాక్టర్. మద్దాళి పేర్కొన్నారు. సత్కారంలో ప్రముఖ వైద్యులు డాక్టర్. రాహుల్ దంపతులు, చీమకుర్తి కమల మోహనరావు, సోమరాజుపల్లి కోటేశ్వరశర్మ, వేమూరి సుబ్బ రామయ్య, సీఎన్వి ప్రసాద్, హనుమంతరావు, గూడా సుధాకర్, మనోజ్ మరియు బ్రాహ్మణ సేవా సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపికి పువ్వాడి వెంకటేశ్వర్లు సేవలు ఆదర్శం





- ఘనంగా పువ్వాడి వెంకటేశ్వర్లు దంపతుల వివాహ వార్షికోత్సవం
- పువ్వాడి లక్ష్మయ్య అపార్ట్మెంట్‌లో జరిగిన వేడుకలో టిడిపి నేతల సందడి
- శుభాకాంక్షలతో హర్షాతిరేకం

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఆయన సతీమణి వెంకట మహాలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. ఈ వేడుక పామూరులోని పువ్వాడి లక్ష్మయ్య అపార్ట్మెంట్‌లో ప్రత్యేకంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, స్నేహితులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి పువ్వాడి వెంకటేశ్వర్లు చేసిన సేవలు, అతని రాజకీయ నైపుణ్యాన్ని కొనియాడుతూ పలువురు టిడిపి నాయకులు ప్రసంగించారు. పార్టీ పట్ల అంకితభావం, ప్రజల పట్ల మమకారం పువ్వాడికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయన్నారు. ఇలాంటి నాయకుల వల్లే పామూరులో టిడిపి బలం దృఢంగా నిలుస్తోంది అంటూ నేతలు వ్యాఖ్యానించారు. కుటుంబ సభ్యులు ప్రతి ఒక్క అతిథిని ఆదరభక్తులతో ఆహ్వానించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు ఏలూరి వెంకటేశ్వర్లు, పువ్వాడి తిరుపతమ్మ, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, పువ్వాడి రామకృష్ణ, పువ్వాడి జయమ్మ, బొల్లా మహా లక్ష్మమ్మ, బొల్లా ఝాన్సీ, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గొడుగులూరి కిరణ్, బోయిళ్ళ నారాయణ రెడ్డి, పూనాటి వెంకటేశ్వర్లు, మన్నం రమణయ్య, యిర్రి కోటిరెడ్డి పాల్గొని వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## జగన్ పిలుపునిచ్చిన వెన్నుపోటు కార్యక్రమం ఎవరికోసం..?


### జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి గౌస్ బాషా సూటిగా ప్రశ్న



పొదిలి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జూన్ 4న చేపట్టే వెన్నుపోటు నిరసన కార్యక్రమం ఎవరి కోసమని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా సూటిగా ప్రశ్నించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూన్ 4న వెన్నుపోటు నిరసన దినం కాదని సైకో పాలనకు ప్రజలు తద్దినం పెట్టిన రోజని ఆరోపించారు. 2019 ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి సొంత బాబాయి అయిన వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారిని పక్కన పెట్టుకొని 2019 నుండి 2024 వరకు ముఖ్యమంత్రిగా పాలన చేశారని విమర్శించారు. ఎన్నికల ముందు తల్లిని, చెల్లిని వాడుకొని అనంతరం వారిని వెన్నుపోటు పొడిచింది జగన్ కాదానని ఆయన ప్రశ్నించారు. వైయస్ అవినాష్ రెడ్డి ని పక్కన పెట్టుకొని సునీత రెడ్డిని అన్యాయం చేసినందుకు ఈ వెన్నుపోటు నిరసన కార్యక్రమం చేపడుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఒకపక్క ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం ఆంధ్ర ప్రదేశ్ ను నవ్యాంధ్రప్రదేశ్గా ముందుకు తీసుకువెళ్తున్నారని గుర్తు చేశారు. వైసిపి అధికార దాహంతో రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రజలే వైసిపికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## స్వామిసేవతో పువ్వాడి కొత్త అడుగు

### టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఇంట్లో సత్యనారాయణ వ్రతం



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు తన నూతన గృహంలో గృహప్రవేశ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పామూరులోని పువ్వాడి లక్ష్మయ్య అపార్ట్మెంట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మంగళవారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ కలశాన్ని ప్రతిష్ఠించి, వ్రత పూజలు విశిష్టంగా నిర్వహించారు. ఉదయం నుంచి వేడుకలకు హాజరైన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, టిడిపి శ్రేణులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు ఏలూరి వెంకటేశ్వర్లు, పువ్వాడి తిరుపతమ్మ, పువ్వాడి వెంకటేశ్వర్లు(బిల్డర్), పువ్వాడి రామారావు, పువ్వాడి రామకృష్ణ, పువ్వాడి వెంకట లక్ష్మమ్మ, పువ్వాడి జయమ్మ, బొల్లా మహా లక్ష్మమ్మ, బొల్లా ఝాన్సీ, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఉప్పుగండ్ల రమేష్, గొడుగులోరి కిరణ్, గోళ్ళ వెంకటేశ్వర్లు (ఫైనాన్స్), పువ్వాడి కుటుంబ సభ్యులు, టిడిపి నేతలు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెన్నుపోటు దినం సభకు తరలిరండి



సంతమాగులూరు మేజర్ న్యూస్: నేడు అద్దంకి నియోజక వర్గ వైసీపీ కార్యాలయంలో ఉద యం 10 గంటలకు జరగనున్న " వెన్నుపోటు దినం "సభకు మండలం నుండి అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని సంతమాగులూరు మండల వైసీపీకన్వీనర్ ఊట్ల నాగేశ్వర రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలను అమలుచేస్తామని అధికారంలోనికి వచ్చి మాట తప్పినందుకు నిరసనగా సభను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.

## పేకాట శిబిరంపై దాడిలో నలుగురు అరెస్ట్



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎడమకల్లు గ్రామ సమీపంలో స్థానిక ఎస్ఐ జె.నాగరాజు ఆధ్వర్యంలో సిబ్బంది పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురిని అరెస్టు చేసిన సంఘటన మంగళవారం నాడు చోటుచేసుకుంది. ఎడమ కళ్ళు గ్రామ సమీపంలోని పొలాల్లో పేకాట ఆడుతున్నారు అన్న సమాచారం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పేకాట ఆడుతున్న నలుగురు జూదరులను, వారితోపాటు రూ.4200లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు. పేకాట ఆడటం చట్టరీత్యా నేరమని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. మండలంలో ఎక్కడైనా పేకాడుతున్న మట్కా జూదం అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్టు సమాచారం అందినట్లయితే వెంటనే 9121102190 నెంబర్‌కు సమాచారం అందించినట్లయితే వెంటనే కఠిన చర్యలు తీసుకుని, అటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూస్తామని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలియజేశారు.

## అంకాలమ్మ దేవస్థానంలో కదిరి బ్రదర్స్ పూజలు



కనిగిరి,మేజర్‌న్యూస్: మండలంలోని వంగపాడు గ్రామంలో అంకాలమ్మ తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బండ్లు పొంగళ్ళు కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోదరులు కదిరి ప్రకాశ్‌రావు, కదిరి పార్థసారథిలు అమ్మవారిని దర్శించుకుని వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కదిరి పిచ్చయ్య, కదిరి రమణయ్య, కదిరి కృష్ణ, మాజీ ఎంపిటిసి మునగల నారాయణరెడ్డి, ఇరగని చలపతిరావు, సుంకరి అంజనాద్రి, పట్నం తిరుపతయ్య, అడపా మధు, అన్నంగి రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## రోజా రాణికి శుభాకాంక్షలు తెలిపిన వీరిశెట్టి విద్యాసంస్థల యాజమాన్యం



పొదిలి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన రోజా రాణిని మంగళవారం వీరిశెట్టి విద్యాసంస్థల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాస్, డైరెక్టర్ కృష్ణం రాజులు, ఉపాధ్యాయురాలు కిరణ్ మైలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆమెకు పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రోజా రాణి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా రావడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు.

## సబ్సిడీ పశువుల దాణాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



సంతమాగులూరు మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీతో పశువుల దానాను పంపిణీ చేస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంతమాగులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు రైతులను కోరారు. మండలంలోని మక్కెనవారిపాలెం గ్రామంలో పశువుల దాన పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తెల్ల శ్రీనివాసరావు గోరంట్ల ఎల్లమంద మెడికల్ శ్రీను గోరంట్ల కిషోర్ బాబు పాల్గొన్నారు

# నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్

వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్‌తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి మార్క్‌ఫైడ్ - జూన్ రెండో వారంలో కొనుగోలు ప్రారంభం

కంపెనీల ఒప్పందంతోనే సాగు చేస్తామంటున్న రైతాంగం

ఎట్టకేలకు ఫలించిన ఎమ్మెల్యే ఏలూరి కృషి

ప్రిన్సిపల్ సెక్రటరీతో ఫోన్లో మాట్లాడిన మంత్రి గొట్టిపాటి

మార్టూరు, పర్చూరు, ఇంకొల్లు మార్కెట్ యార్డుల్లో కొనుగోలుకు చర్యలు



పర్చూరు, మేజర్‌న్యూస్: నల్లబర్లీ పొగాకు రైతుల సమస్యలపై పట్టు వదలని విక్రమార్కుడిలా కృషిచేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. జూన్ రెండో వారం నుంచి నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మార్క్‌ఫైడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్‌తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. పొగాకు సమస్య తీవ్రంగా ఉందని తక్షణమే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే అంశంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రిన్సిపల్ సెక్రెటరీతో ఫోన్లో మాట్లాడారు. పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టాలని కోరారు. రేపు క్యాబినెట్లో సైతం పొగాకుపై చర్చిస్తామన్నారు. దీనికి స్పందించిన ప్రభుత్వం జూన్ రెండో వారంలో పొగాకు కొనుగోలుకు రంగం సిద్ధం చేసింది. మార్క్‌ఫైడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది. ఇప్పటికే రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మార్కెటింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక అందించనున్నారు. పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు మార్కెట్ యార్డులలో మార్క్ ఫైడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

రైతన్నలు స్వచ్ఛందంగా పంట మార్పిడి దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేందుకు సిద్ధమయ్యారని ఎమ్మెల్యే ఏలూరి ప్రిన్సిపల్ సెక్రెటరీ వివరించారు. సాగు విస్తీర్ణం పెరగడం, పంట దిగుబడి రావడం ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. ఇప్పటికే రైతులతో పలుమార్లు చర్చించామని పంట మార్పిడికి రైతాంగం సుముఖంగా ఉన్నారని ఈ ఏడాది రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. రైతులు అధిక పెట్టుబడులు తెచ్చి ఆర్థికఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. మార్కెట్ డిమాండ్ కంటే అత్యధికంగా పంట నిల్వ ఉన్న నేపథ్యంలో రైతుల నష్టపోకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. నల్లబర్లీ విత్తనాలు సరఫరా చేసే ఐటిసి, రాజమండ్రి సిటి ఆర్‌బిలలోఅందుబాటులో లేకుండాచర్యలు తీసుకోనుంది.

**కంపెనీలో ఒప్పందం లేకుండా పంటలు సాగు చేయం**

ఒక కంపెనీల ఒప్పందం లేకుండా పంటలు వేయబోమని రైతులు తేల్చి చెప్పున్నారు. భవిష్యత్తులో కంపెనీలో ఒప్పందం చేసుకుంటేనే పంటలు సాగు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇప్పటికే రైతాంగం కంపెనీల ఒప్పందం లేకుండా పంటలు సాగు చేయమని ప్రకటించారు. అనేక మంది రైతులు ఈ అంశంపై ముందుకు వస్తున్నారు. తద్వారా పంట కొనుగోలు సమయంలో రైతులకు ఇబ్బందులు తప్పనున్నాయి. భవిష్యత్తులో రైతులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ భాగస్వామ్యం చేయనున్నారు. రైతుల భాగస్వామ్యంతో కమిటీలు వేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## 5న 'వనం - మనం' ఉద్యమంలా చేపట్టాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: హరిత శోభిత ప్రకాశం జిల్లా ఆవిష్కరణే లక్ష్యంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. సంబంధిత శాఖలు సమన్వయంతో వివిధ వర్గాలను ఇందులో భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఈనెల 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 'వనం - మనం' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి మొక్కలు నాటాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిన నేపథ్యంలో జిల్లాలో ఈ కార్యక్రమం అమలుపై మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డిఎఫ్‌వో (సోషల్ ఫారెస్ట్) రాజశేఖర్ మాట్లాడుతూ 5వ తేదీన ప్రకాశం జిల్లాలో 4లక్షల 10వేల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టిందన్నారు. జూన్ నుంచి నవంబర్ వరకు 6 నెలల వ్యవధిలో జిల్లాలో 35 లక్షల 76 వేలకు పైగా మొక్కలు నాటాల్సి ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 36 శాతం అటవీ విస్తీర్ణం ఉందని, దీనిని 50 శాతానికి పెంచేలా ఈ కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి గోపి చంద్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాఘవరెడ్డి, డ్వామా ఏపిడి వండర్ మాన్, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల సంస్థ జీఎం శ్రీనివాసరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, బిసి సంక్షేమ అధికారి అంజల, డివిఎ గొట్టిపాటి వెంకట నాయుడు, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ మదన్, జిల్లా ఉప విద్యాధికారి చంద్ర మౌళి, జిల్లా పరిషత్, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దళిత వ్యతిరేక పాలనకు బ్రాండ్ అంబాసిడర్ జగన్

గంజాయి బ్యాచ్‌కి అండగా సైకో జగన్: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: వైయస్ జగన్ రెడ్డి పాలనలో దళితులు ఎదుర్కొన్న అవమానాలు దాడులు అన్యాయాలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని దళిత వ్యతిరేక పాలనకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని దర్శి నియోజక వర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు తెనాలిలో పోలీసులు పై దాడి చేసిన రౌడీషీటర్లు గంజాయి బ్యాచ్‌కి అండగా నేనున్నానంటూ తనపై వస్తున్న కుంభకోణాల నుండి ప్రజలను పక్కదారి పట్టించేందుకు పరామర్శలు చేపట్టడం సిగ్గుచేటుగా ఉందని జగన్ తెనాలిలో చేసిన నాటకీయ యాత్రపై డాక్టర్ లక్ష్మీ విరుచుకుపడ్డారు. ఈ ఏడాది కూటమి పాలనలో గంజాయి డ్రగ్స్ మాఫియా పై ఉక్కు పాదం మోపుతున్న తరుణంలో ప్రజలను పక్కదోవ పట్టించేందుకు దళితుల పేరుతో వైసిపి నేత గంజాయి బ్యాచ్‌కి అధినేతగా మారి చేస్తున్న రాజకీయం ప్రజల అసహ్యించుకుంటున్నారు. కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా. బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బెరైటీస్ మైన్లో జగన్ తాత రాజారెడ్డి కి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్ ని హత్య చేసి ఆ మైన్ ను రాజారెడ్డి కబ్జా చేశారు. బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యాజమాని అయ్యారని, కాంగ్రెస్‌ని అడ్డంపెట్టుకొని రూ. లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడని ఆమె అన్నారు. శివకుమార్ స్థాపించిన వైకాపాపార్టీని కబ్జాచేసి శివ కుమార్‌కు వెన్నుపోటు పొడిచాడని,ఎత్తుకొని పెంచిన బాబాయ్‌ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడని డాక్టర్ లక్ష్మీ అన్నారు. కూటమి పాలనలో తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు అమలుచేశామని,జగన్ ముఠా దుష్ప్రచారాలు త్రిప్పికొట్టి అభివృద్ధి-సంక్షేమాన్ని నిలబెట్టు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డాక్టర్ లక్ష్మీ అన్నారు.

## ఉత్సాహంగా...ఉల్లాసంగా..

- క్రికెట్ క్రీడలో పోలీసులు
- ఎస్‌పి క్రికెట్ కప్ విజేతగా నిలిచిన జిల్లా హెడ్ క్వార్టర్ జట్టు
- క్రికెట్ ఆడి ఉత్తేజాన్ని నింపిన ఎస్పీ ఏ.ఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా పోలీస్ శాఖలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఫైనల్ మ్యాచ్‌లో జిల్లా హెడ్ క్వార్టర్స్ టీమ్ విజయం సాధించింది. నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి ఒత్తిడి నుండి ఉపశమనంతో పాటు దేహధారుడ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో జిల్లా సబ్ డివిజన్ జట్టు జిల్లా హెడ్ క్వార్టర్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌కు ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్రీడాస్ఫూర్తితో ఆడాలని గెలుపోటములు ముఖ్యం కాదన్నారు. అంతే కాకుండా క్రీడల ద్వారా లీడర్ షిప్, టీమ్ వర్క్ లాంటి లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. హోదాలు మరచి అందరూ సమానమనే భావన, స్నేహ స్వభావం, సమిష్టితత్వంలు పెంపొందడానికి క్రీడలు దోహదం చేస్తాయి. కావున ప్రతి ఒక్కరు ఏదో ఒక్క క్రీడను ఎంచుకొని ఆడటం వలన మానసిక ఒత్తిడిని అధికమించి, ఆరోగ్యంగా ఉంటారని తెలియచేసినారు. తదుపరి జిల్లా సబ్ డివిజన్ పోలీస్ అధికారుల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్లను కోల్పోయి 94 పరుగులు చేసింది. అనంతరం 95 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జిల్లా హెడ్ క్వార్టర్ జట్టు 9 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జిల్లా సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది జట్టు నిర్ణీత 9.5 ఓవర్లలో ఆల్ అవుట్ అయి 53 పరుగులు చేసింది. అనంతరం 54పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జిల్లా హెడ్ క్వార్టర్ జట్టు 6.5 ఓవర్లలోనే కేవలం నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈటోర్నమెంట్‌లో ఏఆర్ ఎస్పీ అశోక్‌బాబు, అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వర రావు, డిఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, సాయి ఈశ్వర్ యశ్వంత్, నాగరాజు, శ్రీనివాసరావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.







## సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శిగా శ్రీరామ శ్రీనివాసరావు ఏకగ్రీవం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిపిఐ ఒంగోలు నగర మహాసభ ఒంగోలు నగరంలోని మల్లయ్య లింగం భవన్‌లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎమ్మెల్యే నారాయణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు హాజరైయ్యారు. మహాసభలో నగర సమితి సభ్యులుగా 33 మందితో నగర సమితిని, ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా కొత్తకోట వెంకటేశ్వర్లు, ఆహ్వానితులుగా 9 మందిని గౌరవ ఆహ్వానితులుగా 7 మందిని ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శిగా శ్రీరామ శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## నేడు ఖాజీపాలెంలో విద్యుత్ అంతరాయం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: నేడు పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో కరెంటు తీగలకు అడ్డంగా వున్న చెట్లు నరకటం జరుగుతుంది. రేపు ఉదయం 7గంటల నుండి 2గం.ల వరకు కరెంటు ఆపటం జరుగుతుంది. చందోలు గ్రామ ప్రజలు సహకరించాలని పిట్టలవానిపాలెం మండలం విద్యుత్ శాఖ ఏఇ కె.చంద్ర శేఖర్ తెలిపారు.

# ప్లాస్టిక్‌ని నిషేధిద్దాం, పపర్యావరణాన్ని కాపాడుదాం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ ని నిషేధించి పర్యావరణాన్ని కాపాడుదామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కృష్ణంశెట్టి పల్లె గ్రామ సచివాలయం పరిధిలో ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. తరువాత షాపుల దగ్గర సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం గురించి జూట్ బ్యాగులు, గుడ్డ సంచుల వాడకం గురించి షాపు యజమానులకు, ప్రజలకు వివరించారు. షాపులకు వచ్చే వారు కూడా




ఖచ్చితంగా గుడ్డ సంచులను వెంట తెచ్చుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని రామాలయం దగ్గర పర్యావరణాన్ని కాపాడటానికి నాదైన ఒదిన జీవితంలో సాధ్యమయ్యే అన్ని మార్పులు చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. పర్యావరణ అనుకూల అలవాట్ల ప్రాముఖ్యత గురించి నా కుటుంబము, స్నేహితులు, ఇతరు లను నిరంతరం ప్రేరేపించడానికి కూడా నేను కట్టుబడి ఉన్నానుని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ యం.పి.డి.ఓ. జె.సి.చెన్నారావు, ఎన్‌బియం యం.ఆర్.సి బాబురావు, పంచాయతీ కార్యదర్శి రాఘవ రావు, గ్రామ సర్పంచ్ దాసరి ఎలిజబెత్ అబ్రహం, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సమాధానం కుటుంబానికి సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి మల్లెలవారిపాలెంలో కాగిత సమాధానం మరణించారు. పేరలి నరసయ్య మరియు తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి గారి సహాయ సహకారంతో గ్రామస్తులు కాగిత విజయరాజు,ఎం.తిరుపతయ్య,దాసరి రత్నరాజు,రవి, జకరయ్య, యేసయ్య,ఏసుబాబు, జానిభాషా,సుందరరావు,జేమ్స్,సుబ్బారావు తదితరులు సమాధానం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు మట్టి ఖర్చులకు అందించడం జరిగింది. డాక్టర్ బాలకృష్ణ మూర్తి గారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## యోగాతో ఆరోగ్యం కాపాడుకోవచ్చు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: యోగా సాధనతో ఆరోగ్యంను కాపాడుకోవచ్చని, అందరూ యోగా ను జీవితంలో భాగంగా చేసికోవాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మం డల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బం ది యోగా శిక్షణ ముగింపు సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడు తూ యోగా నేర్చుకున్న సచివాలయ సిబ్బంది ఒక్కొక్కరు గ్రామాలలో ఈ నెల 18 వరకు 50 మందికి యోగాలో శిక్షణ ఇవ్వాలన్నారు. యోగా డే సందర్భంగా ప్రధానమంత్రి మోడీ 5 లక్షల మందితో యోగా ఉంటుం దన్నారు.మండల స్థాయిలో 3 వేల నుంచి 5 వేల వరకు,గ్రామ స్థాయిలో 350 నుంచి 500 వరకు యోగా చేసి వికసిత భారత్ కు కృషి చేద్దామన్నారు.

## వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్: ఆర్డీవో



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు రేషన్ సరుకులు డోర్ డెలివరీ చెయ్యాలి అని ఆర్డిఓ ఎన్ రామలక్ష్మి అన్నారు. మంగళవారం చెరుకుపల్లి మండలంలోని కొన్ని రేషన్ షాపులను ఆమె తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ షాపుల వద్దకు 65 సంవత్సరాల నిండిన వృద్ధుల రానవసరం లేదు. వారందరికీ రేషన్ డీలర్లు ప్రతినెల 1వ తేదీన వారి ఇంటికి తీసుకొచ్చి రేషన్ సరుకులు డోర్ డెలివరీ చేస్తారని ఆమె తెలిపారు. డోర్ డెలివరీ చేయని డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఈ తనిఖీల్లో మండల తహసిల్దార్ పద్మావతి, సి ఎస్ డి టి ఓంకార్, ఆర్ ఐ మౌనిక, వీఆర్వోలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలం లోని చక్రాయపాలెం శివారు శాంతినగర్ పొలాల్లో గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యమైంది. సీఐ ఏ సుబ్బరాజు అందించిన సమాచారం మేరకు సీహెచ్.వీ. రాఘవరెడ్డికి చెందిన సరుగుడు చెట్లలో ఒకదానికి తాడుతో ఉరివేసుకుని ఉన్న మృతదేహం మంగళవారం స్థానికులకు కనిపించింది. గ్రామస్తులు ద్వారా విషయం తెలుసుకున్న సిఐ నేరుగా సంఘటనా స్థలానికి చేరుకుని వాకబు చేశారు. సుమారు 30 సంవత్సరాల వయసు కలిగిన యువకుడి మృతదేహంగా గుర్తించారు. రెండు రోజుల క్రితం మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆమేరకు మృతదేహాన్ని చెట్టు పైనుంచి కిందకు దించి పరిశీలించారు. గుర్తు పట్టే విధంగా లేకపోవటంతో ఆచూకీ కోసం వాకబు చేస్తున్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి అనంతరం పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## 'వెన్నుపోటు దినం' పోస్టర్ ఆవిష్కరణ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ఉలవపాడులో రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమం పోస్టర్‌ను స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నన్నం పోతు రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత



నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలంలోని అడవులదీవి 33/11 కే.వి సబ్ స్టేషన్ కు సంబంధించిన 11 కెవి ఫీడర్ మరమ్మత్తులు నిమిత్తం అడవులదీవి గ్రామపంచాయతీ మరియు దాని పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా బుధవారం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిలిపివేయబడుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏ డి) ఎన్. సురేష్ బాబు తెలి పారు. గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ఎస్‌ఐను సత్కరించిన టిడిపి నేత కార్తీక్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నూతనంగా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం ఎస్ఐ వెంకటేశ్వర నాయక్‌ను టిడిపి యువనేత, సిఎస్‌పురం పంచాయతీ వార్డుమెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు మిత్రబృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యస్ఐను సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి కార్తీక్, మన్నేపల్లి రవి, సంగిశెట్టి శ్రీనాథ్, మన్నేపల్లి కృష్ణ పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ డైరెక్టర్‌ను కలసిన సయ్యద్ సాధిక్



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ పంచా యతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ కమీషనర్ అండ్ డైరెక్టర్ మైలవరపు వి.ఆర్.కృష్ణ తేజ కార్యాలయం నందు న జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఛత్రపతి శివాజీ స్ఫూర్తిగా హిందూ ధర్మ రక్షణ




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: సమరసత సేవా ఫౌండేషన్ భట్టిప్రోలు మండల సమావేశం మంగళవారం రామాంజనేయ నగర్ అద్దేపల్లి ఎస్టి కాలనీ శ్రీసీతారా మాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ఈసందర్భంగా జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ నెల జేష్ఠ శుద్ధ త్రయోదశి 9వ తేదీ శివాజీ పట్టాభిషేకం జరిగిన రోజును హిందూ సామ్రాజ్య దినోత్సవంగా జరుపుకుంటూ చత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిగా హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు.జూన్ నెలలో ఒకటవ తేదీ నుండి 5వ తేదీ వరకు మండల సమావేశాలు, 14వ తేదీ రెండవ శనివారం సత్సంగం నిర్వహించాలని 6,23 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తనలు,11వ తేదీ రైతులందరూ సుభిక్షంగా ఉండాలని ఏరువాక పౌర్ణమి హారతులు అన్ని దేవాలయాలలో నిర్వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ,ఇల్లా కృష్ణయ్య, చలంచర్ల కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్, పాత్రికేయుడు మృతి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్లలో గత 30 ఏళ్లుగా ఫోటోగ్రఫీ రంగంలో రాణిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి పత్రికా రంగానికి వార్తలు సేకరించి సమాచారం తెలియజేస్తూ పత్రికా రంగానికి, ఫోటోగ్రఫీ రంగానికి ఎల్లవేళలా కృషి చేస్తూ సేవలు అందించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం ఆకాలమరణం చెందారు. వీరి మృతికి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల సీనియర్ మంత్రులు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్సీ బిజెపి నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్, బాపట్ల ప్రగతి ఫోటోగ్రాఫర్ అండ్ వీడియోగ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు, సభ్యులు అలాగే బాపట్ల కాపు సంఘం, వారు సంతాపం వ్యక్తం చేశారు.

## నాయునిపల్లి శ్రీ పోలేరమ్మ తల్లి 49వ శిడి మహోత్సవం





వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని నాయుని పల్లి శ్రీ పోలేరమ్మ తల్లి 49వ 'శిడి మహోత్సవం' మంగళవారం ఘనంగా జరిగింది. రెండవ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు పోలేరమ్మ అమ్మవారికి సద్ది నైవే ద్యాలు సమర్పించడం జరిగింది. రాత్రి బొడ్డు చెంచు యానాదిరావు ఆధ్వర్యంలో అమ్మవారి ప్రభ ఊరేగింపుగా నగరోత్సవం నిర్వహించారు. మంగళవారం ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించడంతో పాటు సాయంత్రం 6 గంటలకు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శిడి మహోత్సవం నిర్వహి ంచడం జరిగింది. తదుపరి రాత్రి 8 గంటలకు భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భక్తులు విశేషంగా అమ్మవారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హనుమా చార్యులు, ఆలయ వ్యాఖ్యాతలు గుత్తి శ్రీనివాస్ బాబు (మునసబు) ఆలయ కమిటీ నిర్వాహ కులు కర్పూరపు కోటమ్మ కుమార్తె పుష్ప, పత్తి వెంకట సుబ్బారావు, సజ్జ బాలాజీ, పింజల సతీష్, కోడూరు రామిరెడ్డి, కర్పూరపు వెంకటే శ్వర్లు, సజ్జా బాలా, కోడూరి కిరణ్ కుమా ర్(యూఎస్ఏ) కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నా



రేపల్లె, మేజర్‌న్యూస్: వెన్నుపోటు దినం కార్యక్రమం చేసే అర్హత జగన్ కు లేదని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అడ్డంపెట్టుకొని రూ. లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించారన్నారు. శివకుమార్ స్థాపించిన వైసీపీ పార్టీని కబ్జా చేసి శివకుమార్‌కు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. ఎత్తుకొని పెంచిన బాబాయ్‌ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడని మండిపడ్డారు. ఆస్తికోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడని పేర్కొన్నారు. ఐదేళ్ల పాలనలో జగన్ 85 శాతం హామీలు ఎగనామంపెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచినట్లు చెప్పారు. మద్యపాన నిషేధంపై మాట తప్పి, మడమ తిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికే వెన్నుపోటు పొడిచారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి జగన్ వెన్నుపోటు పొడిచాడని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. సంక్షేమం-అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబునాయుడని, అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. వైసీపీ పాలనలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను సీఎం చంద్రబాబు నాయుడు సరిచేస్తుంటే జగన్ వెన్నుపోటు దినం వంటి కార్యక్రమాలకు పిలుపునివ్వడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ ముఠా దుష్ప్రచారాలు ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, జి వి నాగేశ్వరరావు, తాడిపత్రి మల్లికార్జునరావు, వెంకట నర్సమ్మ, ఉమామహేశ్వరరావు, కూచిపూడి మోహన్ రావు, దున్న జయప్రద, తంగెళ్ళమూడి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 5న రాష్ట్ర కౌన్సిలింగ్ మూడవ మహాసభ



కంభం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏ.పి.జి.ఈ.ఏ) రాష్ట్ర కౌన్సిల్ మూడవ మహాసభలు ఈ నెల 5వ తేదీన విజయవాడలో జరుగును. ఈ సందర్భంగా కంభం యూనిట్ ప్రభుత్వ ఉద్యగుల సంఘ అధ్యక్షులు ముక్కు ప్రసాద రెడ్డి ఛలో విజయవాడ గోడ పత్రికనులి స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉద్యోగుల హక్కుల సాధనకై రాష్ట్ర అధ్యక్షుడు కే.ఆర్.సూర్యనారాయణ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని వారి నాయకత్వంలో ఉద్యోగులకు రావలసిన మధ్యంతర భృతి (ఐ.ర్), 12వ పి.ర్.సి, డి.ఏబకాయిలు మొదలైన 14 హక్కుల సాధనకై పెద్దఎత్తున అన్నిశాఖలఉద్యోగులు, ఉపాధ్యాయ, పెన్షన్లు కౌన్సిల్ సమావేశాలకు హాజరై చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తిచేసారు. సమావేశంకు హాజరుఅయ్యే ఉద్యోగులకు ప్రభుత్వం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేసినట్లు వారు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభం యూనిట్ కార్యదర్శి ఎన్.రంగాస్వామి రెడ్డి, ట్రెజరర్ రంగయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు అలవాటు పడొద్దు: సిఐ సుబ్బరాజు



అద్దంకి, మేజర్‌న్యూస్: విషంతో సమానమైన మత్తుపదార్ధాలకు బానిసలు కావొద్దని జీవితాలను బలిచేసుకోవద్దని అద్దంకి సీఐ ఏ. సుబ్బరాజు అన్నారు. జిల్లా ఈగల్ బృందం ఆధ్వర్యంలో అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ ఎదుట మంగళవారం ఉదయం ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ తెలిగ్గా ఆకర్షింపజేసే డ్రగ్స్ కు బానిసలైన యువత అసాంఘిక శక్తులకు అలవాటు పడుతున్నారన్నారు. విచక్షణ కోల్పోయి నేరాలకు అలవాటు పడుతున్నట్లు చెప్పారు. ఒక్కసారి వీటిబారిన పడిన వారు తిరిగి అందులో నుంచి బయటకు రాలేక పోతున్నారన్నారు. జిల్లాలోని చినగంజాంలో మత్తుకు బానిసలైన వారి మార్పు కోసం 'ఎరిక్షన్ కేంద్రం' నెలకొల్పినట్లు చెప్పారు.

## అంటువ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి: డాక్టర్ ప్రవీణ్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వర్షాకాలపు ముందస్తు చర్యలుగా కీటక జనక వ్యాధులైన మలేరియా డెంగు చికెన్ గున్యా వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జూన్ మాసం మొత్తం కూడాను మలేరియా నివారణ దినోత్సవంను అన్ని గ్రామాల్లో నిర్వహించాలని సిబ్బం దిని కోరారు. ఆశాలు ఏఎన్ఎంలు వారి వారి గ్రామాలలో దీనిపై ప్రజలకు అవగాహన కల్పించి రాబోయే వర్షాకాలంలో ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే నిర్వహించుకుని వారి ఇంటిలో నీటి నిల్వలను ఖాళీ చేసి ఎండబెట్టుకోవాలని ఇంటి ముందు కాల్వలను మురుగు కాలువలపై కిరోసిన్ మధ్య ఆయిల్ వంటివి చల్లుకోవాలని, ప్రభుత్వం తరఫున వారం వారం ఒకసారి చొప్పున ఎనిమిది వారాలపాటు పబ్లిక్ డ్రైనేజీలలో అబేట్ స్ప్రే చేయించడం జరుగు తుందని, ఇదేవిధంగా ఈ కార్యక్రమాలన్నిటికీ కూడాను ఏఎన్ఎం ఆశాలు వారి గ్రామ నాయకులు సహకారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమ ం లో సిహెచ్ఓ డి.వెంకట్రావు, హెల్త్ ఎడ్యుకేటర్ కెపి రాజు, హెల్త్ సూపర్వై జర్ ఏ.అంజమ్మ, గ్రామాల్లో ఆయుష్మాన్ భారత్ సిహెచ్ఓలు, ఆశాలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు, గొడ్డలివేటు రాజకీయాలు జగన్ నైజం



చీరాల, మేజర్‌న్యూస్: వెన్నుపోటు, గొడ్డలి వేటుకు పేటెంటు వైసీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ దేనని చీరాల టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. కొత్తపేటలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిడిపి యువ నాయ కులు మద్దులూరి అమర్నాథ్ మాట్లాడారు. ప్రజ లు ఆ పార్టీని భూస్థాపితం చేసి 11 సీట్లకు పరి మితం చేసినా వైసీపీ నాయకులకు బుద్ధి రాలే దని ఆయన మండిపడ్డారు. రేపు వైసీపీ ఆధ్వర్య ంలో వెన్నుపోటు దినం నిర్వహించడం హాస్యా స్పదమని,అది వైసీపీకి తద్దినం పెట్టే రోజుగా నిర్వహించుకుంటే బాగుంటుందని వ్యాఖ్యానిం చారు. రాష్ట్రంలో అసలైన వెన్నుపోటుదారుడు జగనేనని విమర్శించారు. ఆస్తి కోసం తల్లిని చెల్లిని జగన్ ఇంట్లోనుంచి బయటకు నెట్టేశా దని,చిన్నాన్నపై గొడ్డలి వేటు అందరికీ తెలిసి ందే అన్నారు. రాష్ట్రానికి పట్టిన పీడ వదిలిందని ప్రజలు ఏడాదిగా ఆనందంగా ఉన్నారని, మద్యం, క్వార్ట్జ్, ఖనిజం కేసుల్లో వైసీపీ వారు ఉన్నందున ఆ కేసుల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే వెన్నుపోటు దినం డ్రామాలు నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, ఎంపీ చైర్మన్ జనార్దన్, చీరాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంజి పురుషోత్తం, గుమ్మా వెంకటేష్, పూర్ణ, జాగర్తని పోతురాజు, పులి వెంకటనారాయణ, తేల్లప్రోలు నాగేశ్వరరావు, బాలచంద్ర, చప్పిడి వెంకట్రావు, కర్నేటి శ్రీను, వెంకటేశ్వరరావు, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా మంగళవారం మలేరియాపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ నెల1 తేదీ నుండి 30వరకు నిర్వహించే మహోత్సవాల గురించి సిహెచ్ఓ పి.మంత్రు నాయక్ మాట్లాడుతూ మలేరియా అనేది చలి, వణుకు విపరీతమైన జ్వరంతో కూడుకున్న వ్యాధి అని, ఇది ప్లాస్మోడియం అను పరాన్న జీవి వల్ల వస్తుందన్నారు. ఈ వ్యాధి అనాఫిలస్ దోమ ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యలుగా, వర్షాకాలంలో దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలన్నారు. సరైన వ్యాధి నిర్ధారణ, చికిత్స లేకపోతే నెలల తరబడి బాధిస్తుందన్నారు. మలేరియాకు సంబంధించిన ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో ఎక్కడైతే దోమలు వృద్ధి చెందుతాయో ఆ ప్రదేశాలను గుర్తించి పై రత్ర. ఆబెట్ కీలక నాశనం స్ప్రేయింగ్ చేయుటకు ఆశా కార్యకర్తలు రోజుకు 20 ఇల్లు యాంటీ లార్వా సర్వే చేసి లార్వాలను అరికట్టాలి అదేవిధంగా గ్రామంలోని ప్రజలకు దోమ కాటు వల్ల వచ్చేటువంటి మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వాటికి సూచనలు, సలహాలు సిబ్బం దికి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ పి.సూర్య కుమారి, హెచ్‌వి కే.పద్మావతి, ఎస్‌విడిసిపి ఆరోగ్య కార్యకర్త జె.వెంకటేశ్వర్ రెడ్డి, ఎంఎల్ హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర యాదవ్‌పై రౌడీలా వ్యవహరించిన సిఐపై చర్యలు తీసుకోవాలి

- నర్రావుల శ్రీనివాస్ యాదవ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రజా ఉద్యమాలను అణిచివేయాలని చూస్తే ఊరుకోబోమని బీసీవై జిల్లా నాయకులు నర్రావుల శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. డిఎస్సీ అభ్యర్ధులకు న్యాయం కోసం శాంతి యుతంగా చేపడుతున్న నిరసన కార్యక్రమంలో బిసివై అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్‌పై వీధి రౌడీలా సిఐ సత్యనారాయణ వ్యవహరించిన తీరు సిగ్గు చేటని పత్రికా ప్రకటన ద్వారా ధ్వజమెత్తారు. పుంగనూరులో ప్రజలు బారులుకట్టి పెద్దిరెడ్డిపై ఫిర్యాదులు ఇస్తే ఎన్ని కేసులు పెట్టారో చెప్పాలన్నారు. మిథున్ రెడ్డి బెయిల్ కోసం సుప్రీం కోర్ట్‌కి వెళ్తే రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఒక లాయర్‌ని కుడా ఎందుకు పెట్టలేదో చెప్పాలన్నారు. మా నాయకుడు బహుజనులకోసం, రాష్ట్ర యువత కోసం శాంతియుతంగా నిరసన తెలియ చేస్తుంటే ఆయనకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని ధ్వజమె త్తారు. సిఐపై తక్షణం చర్యలు తీసుకోకపోతే హైకోర్టుకు వెళ్లి న్యాయం కోసం పోరాటం చేస్తామని నర్రావుల శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గళం బలరాం, ప్రదీప్, తోక వెర్రయ్య, ప్రతాప్, అంగిరేకుల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 5 నుంచి 18 ఏళ్లలోపు వయస్సు కలిగిన బాల ల నుంచి జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. మురళీ కృష్ణ తెలియజేశారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం ,పర్యావరణం, విద్య, ధైర్య సాహసాలు, క్రీడలు, కళలు సాహిత్యం, సంస్కృ తం, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు వంటి అంశాల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన బాలలు జులై 31 వ తేదీ లోపు https://awards.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర కమిటీ ద్వారా ఎంపికైన బాలలకు రాష్ట్రపతి చేతుల మీదుగా ఆగస్టు - 2025లో బహుమతితో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేస్తారని కలెక్టర్ తెలిపారు.

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి సబ్ డివి జన్ పరిధిలో బుధవారం ఉదయం 08:00 గం. ల నుండి మధ్యాహ్నం 01:00 గం. ల వర కు ఫీడర్లు మెయింటెనెన్సు పనులలో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగుతుం దని డి ఈ ఈ దామోదరం తెలిపారు. అద్దంకి పట్టణంలో భవాని సెంటర్, మున్సిపల్ ఆఫీస్ రోడ్, బస్టాండ్ ఏరియా, బంగ్లా రోడ్డు, మరియు కాకాని పాలెం ప్రాంత వినియోగదారులకు, అద్దంకి మండలంలోని 33కెవి కుంకుపాడు ఫీడర్ కు, కొరిసపాడు మండలంలోని సోమ వరప్పాడు గ్రామ వినియోగదారులకు మరియు పంగులూరు మండలం లోని పంగులూరు టౌన్ వినియోగదారులకు మరియు చుట్టుప క్కల గల పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. కనుక విద్యుత్ వినియోగదారులు గమనించి సంహరించవల సిందిగా డి ఈ ఈ దామోదరం తెలిపారు.

# మద్దిపూడి ఎస్ఐ తప్పేమీలేదు

## విధులకు ఆటంకపరిచిన వారిపై కేసు నమోదు – మీడియాతో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ వెల్లడి





ఒంగోలు, మేజర్‌న్యూస్ : విధి నిర్వహణలో ఉన్న మద్దిపూడి ఎస్ఐపై చెడు నడత కలిగిన వ్యక్తి అండతో మహిళల దురుసు ప్రవర్తన, విధులకు ఆటంకం పరిచిన వారిపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలియజేశారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ పూర్తి వివరాలను తెలియజేశారు. 26.05.2025న పొన్నలూరు మండలం నాగిరెడ్డి పాలెం నందు పోలేరమ్మ గుడిలో దొంగతనం జరిగింది. 28న కొండపి మండలంలోని పెట్లూరు గ్రామంలో శివాలయం నందు కూడా దొంగతనం జరిగింది. జరుగుమల్లి మండలం ఎన్ఎన్ కంద్రిగ గ్రామంలో ఉన్న పోలేరమ్మ గుడిలో కూడా దొంగతనం జరిగింది. దేవాలయలలో జరిగిన దొంగతనం కేసులను ఛేదిందించుటకు ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి మద్దిపూడి ఎస్సై రమేష్ బాబు, కానిస్టేబుల్ చెన్నారావు, సురేష్ రెడ్డి అను వారితో మే 28 తేదీన ఉదయం సమయంలో దర్యాప్తులో భాగంగా సంఘటన జరిగిన ప్రాంతంలోని చుట్టుపక్కల ఉన్న వ్యాపార సంస్థలు, నివాస గృహాలకు చెందిన కీలకమైన సీసీ కెమెరా ఫుటేజీని సేకరించడానికి పెట్లూరు నుండి జాళ్ళపాలెం వరకు కెమెరాలు చెక్ చేసుకుంటూ వెళ్లారు. ఈ సమయంలో కొండేపి ఎస్ఐ ఉమెన్ మిస్సింగ్ కేసు దర్యాప్తులో ఉన్నారు. తదుపరి జరుగుమల్లి ఎస్ఐ తన సిబ్బందితో ఎన్ఎన్ కంద్రిగ నుండి జాళ్ళపాలెం వైపు సిసి కెమెరాలు చెక్ చేసుకుంటూ వస్తున్నారు. మద్దిపూడి ఎస్ఐ జాళ్ళ పాలెం గ్రామంలో మారంరెడ్డి కొండలరావు (43) అనే వ్యక్తి షాప్ వద్ద రోడ్డు వైపు సీసీ కెమెరా ఉండటంతో ఆ షాపులో ఉన్న మహిళతో ఎస్సై పైఅధికారుల ఆదేశాల మేరకు మేము వచ్చామని బాధ్యత గల వ్యక్తిగా సిసి పుటేజ్ ఇవ్వటం మీ బాధ్యత. దొంగతనం గుడిలో జరిగింది. గుడి అందరికీ చెందిందని చెప్పి సిసి ఫుటేజ్ అడిగారు. సదరు మహిళ పేరు బండి చంద్రమ్మ (40) తన అన్న కొండలరావును ఫోన్‌లో సంప్రదించగా మద్రిపూడి ఎస్ఐతో చెడు నడత కలిగిన వ్యక్తి అయినటువంటి మారంరెడ్డి కొండలరావు పోలీసు వారికి ఉపయోగపడే ఏ విషయంలో కూడా నేను సహకరించను, ఒకవేళ అది పోలీసు వారికి ఉపయోగపడే సమాచారం సిసి కెమెరా ఫుటేజ్‌లో ఉంటే దానిని డిలీట్ చేస్తానని, పోలీసులకు ఉపయోగపడుతుందనుకుంటే డివిఆర్ కానీ, మానిటర్ని గాని తగలబెడతానని, పోలీసులకు ఇవ్వనన్నారు. అంతట మద్రిపూడి ఎస్ఐ కేసు విచారణలో భాగంగా ప్రజాప్రయజనార్థం దొంగతనానికి సంబంధించిన సమాచారాన్ని డిలీట్ చేస్తాడేమోనని సీసీ కెమెరా మానిటర్‌ని చెక్ చేయుటకు లోపలికి వెళ్తుండగా కొండలరావు చెల్లెలు చంద్రమ్మ లోపలికి పోనివ్వనని ఎస్ఐని పదే పదే నెట్టడం జరిగింది. ఈ సందర్భంలో సదరు మహిళను పక్కకి నెట్టి లోపలికి వెళ్తుండగా కొండలరావు వదిన కూతురు ఆదిలక్ష్మి డ్యూటీలో ఉన్న మద్రిపూడి ఎస్ఐను అడ్డగించటం జరిగింది. జరిగిన ఈ సంఘటన వీడియోను మారెడ్డి కొండలరావు ఉద్దేశ్యపూర్వకంగా వారితో వీడియో రికార్డు చేసి సోషల్ మీడియాలో పెట్టి సమాజంలో పోలీస్ వారిని అప్రతిష్టపాలు చేశారు. డ్యూటీలో ఉన్న పోలీస్ వారిని అడ్డుకున్నందుకు కేసు నమోదు చేయడం జరిగినది. జిల్లాలోని పౌరులందరికీ వ్యాపార యజమానులకు పోలీసులకు సహకరించడం వారి పౌర బాధ్యత చట్టపరమైన బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. మారంరెడ్డి కొండలరావు ఇది వరకు బస్ కండక్టర్‌గా ఏపిఎస్ఆర్టీసిలో విధులు నిర్వహించేవాడు. 2014వ సంవత్సరంలో మారంరెడ్డి కొండలరావును విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్నందుకు విధుల నుండి సస్పెండ్ చేసినట్లు తెలియజేశారు.

## ఎఆర్ నాన్ క్యాడర్ ఎస్పీగా అశోక్‌బాబు పదోన్నతి

### – అభినందించిన జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు ప్రకాశం జిల్లా పోలీసు శాఖలో ఎఆర్ అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎంఎస్ఎస్ అశోక్ బాబు ఎఆర్ నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలసి, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ ఎఆర్ నాన్ క్యాడర్ ఎస్పీ అశోక్ బాబు షోల్డర్ ప్యాడ్‌కు స్టార్ చిహ్నామును అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారితో మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదోన్నతి పొందడం చాలా గొప్ప విషయమని, పోలీస్ శాఖలో ఆయన చూపిన అంకితభావం, నిబద్ధత మరియు అత్యుత్తమ సేవలకు ఈ పదోన్నతి ఒక సరైన గుర్తింపు అని తెలిపారు. ఈ పదోన్నతిని సద్వినియోగం చేసుకుంటూ, నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రముఖ పాత్ర వహిస్తూ, విధినిర్వహణలో మరింత అకింతభావంతో సేవలు అందిస్తూ పోలీస్ శాఖ యొక్క ప్రతిష్ట పెంపొందించాలని, భవిష్యత్తులో మరెన్నో మైలు రాళ్లు అధిగమించాలని మనస్పూర్తిగా ఆకాక్షించారు.

## ఉపాధి కూలీలకు వేతనాలు ఇప్పించాలి



దర్శి, మేజర్‌న్యూస్: మండలం వివిధ గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన కూలీలకు వేతనాలు ఇప్పించాలంటే డిమాండ్ చేస్తూ రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ స్థానిక ఎంపీడీవో కృష్ణమూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ పథకం కూలీలకు గత నెల రోజులుగా వేతనాలులేక ఆర్థికంగా సామాజికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వ స్పందించి ఉపాధి హామీ కూలీలకు వేతనాలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మిట్టరమేష్, జ్యోతి, వీరయ్య పాల్గొన్నారు.

## SSC, RRB, PSC Police, Bank Exams

## REASONING Mising Numbers

Mising Numbers

Q. Find the missing number?

| 216 | 729 | 27 |
|---|---|---|
| 64 125 | 343 ? | 1 8 |

a. 64 b. 334
c. 501 d. 512

Ans. : d) 512

Explanation : All cube values are increasing order.

$64=4x4x4=4^3$

$125=5x5x5=5^3$

$216=6x6x6=6^3$

Similarly :

$343 = 7x7x7=7^3$

$512=8x8x8=8^3$

$729=9x9x9=9^3$

Similarly :

$1=1x1x1=1^3$

$8=2x2x2=2^3$

$27=3x3x3=3^3$

Q. Find the missing number :

| 4 9 | 1 4 | 9 16 |
|---|---|---|
| 16 | 9 | ? |

A) 25 B) 3 C) 9 D) 5

Ans. : A) 25

Explanation :

$4=2x2=2^2$

$9=3x3=3^2$

$16=4x4=4^2$

Similarly

$1=1x1=1^2$

$4=2x2=2^2$

$9=3x3=3^2$

Similarly

$9=3x3=3^2$ $16=4x4=4^2$

$25=5x5=5^2$

Q. Finding the missing Number :

| Top | Centre | Bottom left | Bottom right |
|---|---|---|---|
| 4 | 38 | 9 | 6 |
| 8 | 56 | 11 | 9 |
| 12 | ? | 11 | 13 |

A. 78 B. 72
C. 90 D. 108

Ans. : (B) 72

Explanation :Adding the three corner number and multiply with total number. 9+6+4=19. Multiply with 2 =19x2=38. Triangle center Number.

Similarly

11+9+8=28. Multiply with 2

28x2=56. Triangle center number.

Similarly

11+13+12=36. Multiply with 2

36x2=72. Answer.

Q. Find the missing number

| 5 7 | 7 5 | 6 2 |
|---|---|---|
| 99 | 94 | ? |
| 4 3 | 4 2 | 1 3 |

A) 38 B) 45 C) 50 D) 52

Ans. : (C) 50

Explanation : Each corner values squaring and adding total.

$5^2$=5x5=25, $7^2$=7x7=49

$3^2$=3<None>x3=9, $4^2$=4x4=16

Now total is 99. Similarly

$7^2$=7x7=49, $5^2$=5x5=25

$2^2$=2x2=4, $4^2$=4x4=16

Now, total is 94

$6^2$=6x6=36, $2^2$=2x2=4

$3^2$=3x3=9, $1^2$=1x1=1

Now, total is 50.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous), Madanapalli